## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO: APTEL16151

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

సంపుటి: 3 | సంచిక: 32 | బుధవారం, ఆగస్టు 28, 2024 | ఎడిటర్: పి .వేణుగోపాల్ రెడ్డి | పేజీలు: 08 | వెల: రూ.2/-


# స్కిల్ కేరాఫ్ ఏపీ




- రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు కసరత్తు
- నైపుణ్యాభివృద్ధి శిక్షణకు హబ్‌గా తీర్చిదిద్దే యోచన
- దేశానికే తలమానికంగా ఏర్పాటు చేసేలా చర్యలు
- నైపుణ్య గణన ఫైలుపై ఇప్పటికే సీఎం సంతకం
- ప్రతి జిల్లాలోనూ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాలు
- ఇవన్నీ స్కిల్ వర్సిటీకి అనుబంధంగా ప్రారంభం
- తగిన విద్యార్హతలున్న వారికి వివిధ రంగాల్లో శిక్షణ
- ఇక్కడ శిక్షణ పొందిన యువతకు వర్సిటీ సర్టిఫికెట్లు
- అది ఉన్నవారికి ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ ప్రాధాన్యం
- పరిశ్రమలకు మానవ వనరుల కేంద్రంగా వర్సిటీ
- నిపుణులైన సిబ్బంది కొరతకు చెక్ పెట్టే అవకాశం

(అమరావతి): రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి యువతలో నైపుణ్యాలను పెంపొందించే దిశగా ప్రభుత్వం యోచన చేస్తోంది. స్కిల్ డెవల్‌పమెంట్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే పలుసార్లు మేధోమథనం నిర్వహించారు. దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ సెన్సెస్ చేపట్టి తద్వారా ప్రజల నైపుణ్య స్థాయిలను పెంచుతామని ఆయన ఇప్పటికే ప్రకటించారు.

---

## దేవాదాయశాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష..


- ట్రస్ట్ బోర్డులో అదనంగా మరో ఇద్దరికి అవకాశం కల్పించాలని చంద్రబాబు నాయుడు నిర్ణయించారు.
- దేవాలయాల్లోని అర్చకులకు ఇకపై రూ.15 వేల రూపాయలు ఇవ్వాలి
- నిరుద్యోగ వేద విద్యార్థులకు నెలకు రూ 3,000 రూపాయలు భృతి ఇవ్వాలి



## మాకూ టైం వస్తది వడ్డీతో సహా చెల్లిస్తాం!

- నేను కేసీఆర్ బిడ్డను..
- తప్పు చేసే ప్రసక్తే లేదు
- ఎమ్మెల్సీ కవిత

న్యూఢిల్లీ, ఢిల్లీ మద్యం కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీంకోర్టు బెయిలు మంజూరు చేయడంతో ఆమె తిహాడ్ జైలు నుంచి విడుదలయ్యారు. అనంతరం భావోద్వేగానికి గురైన కవిత.. 'మాకూ టైం వస్తది. మమ్మల్ని ఇబ్బందులు పెట్టిన వారికి వడ్డీతో సహా చెల్లిస్తాం' అని హెచ్చరించారు. కవిత బెయిల్ వచ్చిన నేపథ్యంలో కవిత భర్త అనిల్, కుమారుడు ఆర్య, సోదరుడు కేటీఆర్ తోపాటు హరీశ్‌రావు తదితరులు జైలు వద్దకు చేరుకున్నారు. వైద్య పరీక్షలతోపాటు జైలు నిబంధనలన్నీ పూర్తయిన తర్వాత రాత్రి 9.10 గంటలకు జైలు నుంచి కవిత బయటికొచ్చారు.



## జగన్ విదేశీ పర్యటనకు గ్రీన్ సిగ్నల్..

## మహిళా కస్టమర్‌కు కన్నుకొట్టిన డోర్‌డెలివరీ బాయ్.. దోషిగా తేల్చిన కోర్టు..!



## మమతా బెనర్జీకి లైడిటెక్టర్ పరీక్ష చేయాలి.. బెంగాల్ సీఎంపై బీజేపీ ఫైర్



## బిడ్డా.. ఎట్లున్నవ్?

- కుమార్తెకు ఫోన్‌లో కేసీఆర్ పలకరింపు
- నేడు హైదరాబాద్‌కు రానున్న కవిత
- జైలు నుంచి బయటికొచ్చి కారెక్కగానే తండ్రికి ఫోన్

# తల్లిదండ్రుల ప్రేమ వెలకట్టలేనిది

## – తండ్రి ఆనాల నరసింహులు జ్ఞాపకార్థం కార్యాలయాల సముదాయం మధ్యన కుమారులు వాటర్ ప్లాంట్ వితరణ




చిట్వేలి జనసముద్రం ఆగస్టు 27 అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాజు గుంట పంచాయతీకి చెందిన ఆనాల నరసింహులు రిటైర్డ్ టీచర్ కొన్ని సంవత్సరాలకు ముందు కీర్తిశేషులు అయ్యారు తాసిల్దార్ కార్యాలయాల దగ్గర సమస్యల కోసం వచ్చిన ప్రజలకు నీటి సమస్య ఎక్కువగా ఉండేది ఎవరైనా వాటర్ తాగాలి అంటే బయట బజారుకు వెళ్లి వాటర్ బాటిల్ కనుక్కోవలసిన పరిస్థితి ఆ విషయాన్ని గమనించిన ఆనాల నరసింహులు కుమారులు ప్రసాద్ సునీల్ తన తండ్రి వర్ధంతిని పురస్కరించుకుని ఆగస్టు 28వ తేదీన ఎమ్మార్వో ఆఫీస్ దగ్గరలో దాదాపు లక్ష రూపాయల వ్యయంతో వాటర్ ప్లాంట్ వితరణ చేయడం జరిగింది ఎంతోమంది పేదవారు సమస్యల కోసం కార్యాలయాలకు వస్తుంటారు వారందరికీ ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది వారి కుమారులు మాట్లాడుతూ తమ తండ్రి తమకు నైతిక విలువలు సమస్కారం ఎంత ఎదిగినా ఒదిగి ఉండే తత్వం సంపాదించిన దాంట్లో కొద్ది భాగం పేద ప్రజలకు ఖర్చు చేయాలని చెబుతూ ఉండేవాడని అది తమ మనసులో బలంగా నాటుకపోయిందని అందుకే తమ తండ్రి పేరుతో సొసైటీ ఏర్పాటుచేసి ప్రతి సంవత్సరం ఏదో ఒక రకంగా పేద ప్రజలకు సేవ చేయడం అని నిర్ణయించుకున్నామని వారు తెలియజేశారు అలాగే రేపటి దినమున తమ తండ్రి ఆత్మ శాంతి చేకూరాలని ఉద్దేశ్యముతో కొన్ని ప్రభుత్వ పాఠశాలలో తిది భోజన ఏర్పాట్లు కూడా చేశామని తెలియజేయడం జరిగింది తమకు ఎదుటి వ్యక్తులను గౌరవించడం కూడా తమ తండ్రి నుంచే ఆ సంస్కారం అలవాడిందని తమ ఇంటికి ఎంతమంది వచ్చినా ప్రేమగా పలకరించేవాడని యోగక్షేమాలు అడిగి వారి మీద ప్రేమాభిమానాలు చూపించడం తమ కళ్ళారా చూసామని వారు తెలియజేశారు ఆయన కుమారులుగా పుట్టడం తమ పూర్వజన్మ సుకృతం అని కూడా తెలపడం జరిగింది వర్ధంతి సందర్భంగా ప్రత్యేక కథనం

# ఆటో యూనియన్ మండల సహాయ కార్యదర్శిగా నాంపల్లి సురేష్...

## – సురేష్ ఎన్నిక పట్ల ఆటో కార్మికుల హర్షం...



చిగురుమామిడి జనసముద్రం న్యూస్ ఆగస్టు 27:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల ఆటో కార్మిక సంక్షేమ సంఘం మండల సహాయ కార్యదర్శిగా సుందరగిరి గ్రామానికి చెందిన నాంపల్లి సురేష్(లడ్డు) మంగళవారం ఎన్నికయ్యారు. సుందరగిరి ఆటో యూనియన్ అధ్యక్షుడిగా పనిచేస్తున్న తన ఎన్నికకు సహకరించిన జిల్లా, మండల ఆటో కార్మికులకు నాయకులకు పేరుపేరునా సురేష్ ధన్యవాదాలు తెలిపారు. ఆటో కార్మికులకు ఎప్పుడు ఎలాంటి ఆపద వచ్చినా యూనియన్ నాయకులతో కలిసి అందుబాటులో ఉంటూ తనవంతు కృషి చేస్తానని సురేష్ తెలిపారు. మండల సహాయ కార్యదర్శిగా సురేష్ నియామకం కావడంతో మండలంలోని పలు గ్రామాల్లోని ఆటో కార్మికులు అర్ష వ్యక్తం చేస్తూ స్వీట్లను పంపిణీ చేస్తున్నారు.

# పశ్చిమ బెంగాల్‌లో ఉద్రిక్త వాతావరణం

పశ్చిమ బెంగాల్‌లో వైద్యురాలి హత్యాచార ఘటనకు నిరసనగా విద్యార్థులు చేపట్టిన 'నబన్నా అభియాన్' ర్యాలీ ఉద్రిక్తత పరిస్థితులకు దారితీసింది. హౌడా నుంచి ర్యాలీగా వస్తున్న విద్యార్థులను అడ్డుకునేందుకు పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేశారు. దీంతో బారికేడ్లను బద్దలు కొట్టేందుకు విద్యార్థులు ప్రయత్నించగా, పోలీసులు వారిపైకి బాష్పవాయువు ప్రయోగించారు. ప్రస్తుతం అక్కడ ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి.

# త్రిదండి చిన్న జీయర్ స్వామి నిర్వహించిన ప్రజ్ఞా వికాస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో




జన్నారం స్లేట్ పాఠశాల కు ప్రథమ బహుమతి ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) ఆగస్టు 27 త్రిదండి చిన్నజీయర్ స్వామి, ప్రజ్ఞ వికాస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రైవేట్ పాఠశాలల కు చెందిన వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈనెల 2న మంచిర్యాల జిల్లా సెవెన్ హిల్స్ హై స్కూల్ (పరాయి పాలన నుండి భారత్ ను విడిపించిన వారికి కృతజ్ఞతలు ) అనే అంశంపై మంచిర్యాల జిల్లా స్థాయిలో ప్రైవేటు పాఠశాలలకు చెందిన ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలలో జన్నారం మండలం స్లేట్ ఎక్సెన్స్ స్కూల్ కు చెందిన రాగి అక్షిత 9వ తరగతి కి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో గెలుపొందారు. మంచిర్యాల జిల్లాస్థాయిలో గెలుపొందిన రాగి అక్షిత రాబోయే నెల సెప్టెంబర్ 2 న మంచిర్యాల లో రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలలో పాల్గొనబోతుంది. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థిని రాగి అక్షితను, స్లేట్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, డైరెక్టర్ ఏనుగు రజిత రెడ్డి, స్లేట్ ఎక్సలెన్స్ ప్రిన్సిపల్ మెర్లిన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తోటి స్నేహితులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు, మండల యువకులు, తదితరులు అభినందించారు.

# పటికబెల్లంతో ఆరోగ్య ప్రయోజనాలు!



పటికబెల్లంలో ముఖ్యమైన విటమిన్లు, ఖనిజాలు, అమినో ఆమ్లాలు ఎక్కువగా ఉంటాయి. కేవలం మాంసాహారంలో దొరికే ముఖ్యమైన విటమిన్లు, విటమిన్ బి12 పటికబెల్లంలో ఎక్కువ మొత్తంలో దొరుకుతుంది.మూడు, లేదా నాలుగు దొండ పండ్లను పటికబెల్లం పొడిలో అద్దుకొని తింటూ ఉంటే దగ్గు తొందరగా తగ్గిపోతుంది. పటిక బెల్లం శరీరానికి త్వరిత శక్తిని అందిస్తుంది. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఈ పటిక బెల్లం తినడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. వేడివేడి పాలల్లో పటికబెల్లం పొడి కలిపి రెండు లేక మూడు పూటలు తాగితే గొంతు బొంగురు తగ్గిపోతుంది. పటికబెల్లం పొడి అరస్పూను, పుదీనా ఆకుల రసం టీ స్పూన్ కలిపి రోజూ రెండు లేక మూడు పూటలు సేవిస్తూ ఉంటే దద్దుర్లు తగ్గుతాయి. పటిక బెల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచి, వ్యాధుల నుంచి రక్షిస్తాయి. తరుచు జలుబు, దగ్గు వంటి సమస్యలు తగ్గుతాయి. వాత, పిత్త, కఫ దోషాల వల్ల కలిగే అనేక రోగాలకు పటికబెల్లం ఔషధంగా పనిచేస్తుంది. పటికబెల్లం కంటి చూపుకి బాగా పని చేస్తుంది. భోజనం తరువాత చిన్న పటిక బెల్లం ముక్క నోట్లో పెట్టుకుంటే కంటికి మంచిది. అరటిపండును పటికబెల్లం పొడితో అద్దుకొని తింటూ ఉంటే నీళ్ల విరేచనాలు తగ్గుతాయి. పటిక బెల్లంలో ఐరన్ పుష్కలంగా ఉండటం వల్ల రక్తహీనతను తగ్గించడంలో సహాయపడుతుంది. మహిళలు పటిక బెల్లం తినడం వల్ల పీరియడ్స్‌లో వచ్చే సమస్యలు తగ్గుతాయని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. ఎండాకాలంలో పటికబెల్లం పొడిని నీటిలో వేసుకుని తాగితే అతి దాహం తగ్గడంతో పాటు వడదెబ్బ తగలదు. ఒక్కోసారి అనుకోకుండా ముక్కులోంచి రక్తం వస్తుంది. దీంతో వెంటనే పటికబెల్లం కలిపిన నీటిని బాధితుడికి ఇస్తే రిలీఫ్ లభిస్తుంది. పటిక బెల్లం మగవారిలో వీర్యం క్వాలిటీని మెరుగు పరుస్తుంది. పటికబెల్లం ముక్కను కొద్దిగా నీళ్లతో అరగదీయగా వచ్చిన ఆ గంధాన్ని తేలు కుట్టిన చోట రాసి మర్దన చేస్తూ ఉంటే 6 నిమిషాల్లో తేలు విషం హరించబడుతుంది. పటిక బెల్లం జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తుంది. దీని పాలతో కలిపి కూడా తీసుకోవచ్చు. పటిక బెల్లంలో ఐరన్ పుష్కలంగా ఉండటం వల్ల రక్తహీనతను తగ్గించడంలో సహాయపడుతుంది. మహిళలు పటిక బెల్లం తినడం వల్ల పీరియడ్స్‌లో వచ్చే సమస్యలు తగ్గుతాయని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. కాల్షియం అధికంగా ఉండటం వల్ల ఎముకలను బలపరుస్తుంది. కీళ్ళ, నడుము నొప్పితో బాధపడేవారు కూడా ఈ పటిక బెల్లం తినడం వల్ల బోలెడు లాభాలు కలుగుతాయి. మార్కెట్‌లో లభించే ఫేస్ క్రీముల కంటే ప్రతిరోజు పటిక బెల్లం చర్మాన్ని మెరిసేలా చేసి, ముడతలు పడకుండా కాపాడుతుందని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు.

# దేవాదాయశాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

ఆంధ్రప్రదేశ్‌లో అర్చకులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శుభవార్త చెప్పారు. రాష్ట్రంలోని దేవాలయాల్లో అర్చకుల వేతనాలను భారీగా పెంచాలని నిర్ణయించారు. రూ.50వేలకుపైన ఆదాయం ఉన్న ఆలయాల్లో ప్రతి నెలా రూ.10 వేలు వేతనం పొందే అర్చకులకు ఇకపై రూ.15 వేలు ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ నిర్ణయంతో 1,683 మంది లబ్ధిపొందనున్నారు. అమరావతి సచివాలయంలో దేవదాయ శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.. పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అంతేకాదు వేద విద్య చదువుకుని నిరుద్యోగులుగా ఉన్న వారికి నెలకు రూ.3 వేలు భృతి ఇవ్వాలని కూడా సూచించారు.

ఆలయాల్లో ప్రసాదం, అన్నదానం నాణ్యంగా ఉండాలని.. ఒకవేళ ఎక్కడైనా బాగోలేదని ఫిర్యాదులు వస్తే ఆలయ అధికారులే బాధ్యులవుతారని చంద్రబాబు హెచ్చరించారు. ప్రధాన ఆలయాల్లో ఎంతమంది భక్తులు తింటే, అందరికీ అన్న ప్రసాదాలు అందించాలని సూచించారు. తొలుత 61 ప్రధాన, ముఖ్య ఆలయాల్లో అన్ని సేవల్ని ఆన్‌లైన్‌లో, నగదు రహితంగా అందించాలని.. ఆ తర్వాత మిగిలిన ఆలయాలకు వర్తింపజేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,110 ఆలయాలకు కొత్త పాలకవర్గాలను నియమించాలని.. అలాగే ఇకపై ప్రతి పాలకవర్గంలో ఇద్దరు సభ్యులను పెంచాలని సేచించారు. దీని కోసం అవసరమైన చట్టసవరణకు ప్రతిపాదన సిద్ధం చేయాలన్నారు. ఇప్పటికే పాలకవర్గ సభ్యుల్లో ఓ నాయీబ్రాహ్మణుడికి అవకాశం ఉండగా.. కొత్తగా ఓ బ్రాహ్మణుడికి సభ్యుడిగా అవకాశం ఇవ్వాలన్నారు.


బ్రాహ్మణ కార్పొరేషన్, బ్రాహ్మణ కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలను బలోపేతం చేయాలని సూచించారు చంద్రబాబు. వీటికి కొత్త పాలకవర్గాల ఏర్పాటుకు కసరత్తు చేయాలని చెప్పారు. వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ రోజున దేవాదాయశాఖ అధికారిక కార్యక్రమం నిర్వహించాలని సూచన చేశారు. రాష్ట్రంలో రూ.50వేలలోపు వార్షికాదాయం ఉన్న 5,470 ఆలయాలకు డీడీఎన్ఎస్ (ధూప, దీప, నైవేద్యపథకం) కింద ఇప్పుడిస్తున్న రూ.5వేల సాయాన్ని రూ.10వేలకు పెంచాలన్నారు. సీజీఎఫ్, శ్రీవాణి ట్రస్ట్ నిధులతో చేపట్టిన ఆలయాల పనులు వేగంగా పూర్తిచేయాలని చంద్రబాబు సూచించారు. గత ప్రభుత్వం సీజీఎఫ్ (కామన్ గుడ్ ఫండ్), శ్రీవాణి ట్రస్టు నిధులతో కొన్ని పనులు ప్రతిపాదించింది. వీటిలో కొన్ని పనులు ప్రారంభంకాగా.. మరికొన్ని ప్రారంభం కాలేదు. ఇప్పటికే మొదలైన పనులను పూర్తిచేయాలని.. అసలు ప్రారంభంకాని పనులను నిలిపివేసి మరోసారి పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆలయాల్లో కలిపి భక్తులు కానుకలుగా ఇచ్చిన వెండి 44,194 కేజీలు ఉందని.. ఈ వెండిని ఆయా ఆలయ స్వామి, అమ్మవార్ల చిత్రాలతో డాలర్లుగా భక్తులకు విక్రయించడంపై ఆలోచన చేయాలని సూచించారు. వేద పాఠశాలల్లో సంస్కృత మంత్రోచ్చరణతో పాటుగా దాని అర్థం కూడా చెప్పేలా వేద శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఇలా చేస్తే భక్తులకు అర్థం అవుతుందన్నారు. ఎప్పటి నుంచో ఉన్న సింహాచలం పంచగ్రామాల భూసమస్య శాశ్వత పరిష్కారంపై అధికారులు అధ్యయనం చేయాలన్నారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లోని నాయీ బ్రాహ్మణులకు కనీసవేతనం రూ.25వేలు దక్కేలా చర్యలు తీసుకోవాలని.. ఈ మేరకు పూర్తి వివరాలతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచనలు చేశారు. రాష్ట్రంలో ఎక్కడా బలవంతపు మత మార్పిడులు జరగకూడాదని.. ఈ మేరకు అవసరమైన చర్యలతో అడ్డుకోవాలన్నారు. అలాగే ఆలయాల్లో అన్యమతస్థులు ఉండకూడదని చెప్పారు.

# పెరుగు పుల్లగా మారిందా?



పెరుగు వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు. పెరుగు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. పెరుగు అనేక వ్యాధుల నుంచి రక్షిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. ప్రతిరోజూ ఒక గిన్నెడు పెరుగు తీసుకుంటే.. అంతకు మించిన ఔషధం మరొకటి లేదంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఇంట్లో తయారుచేసిన పెరుగు ఆరోగ్యానికి ఉత్తమమైనది. కానీ ఇంట్లో తయారు చేసిన పెరుగు ఎక్కువ కాలం నిల్వ చేయడం సాధ్యం కాదు. వెంటనే పాడై పోతుంటుంది. దాంతో మార్కెట్‌లో దొరికే పెరుగుపైనే ఆధారపడవల్సి వస్తుంది. కానీ సమస్య ఏమిటంటే.. పెరుగును ఎక్కువ కాలం నిల్వ ఉంచితే దాని రుచి, పోషక విలువలు కూడా పోతాయి. పెరుగును ఎక్కువసేపు ఉంచితే దాని రుచి మరింత పుల్లగా మారుతుంది. అస్సలు తినలేం. అప్పుడు పెరుగును పారేయడం తప్ప వేరే మార్గం లేదు. ఇలా కాకుండా ఉండాలంటే ఈ చిట్కా ట్రై చేయండి. పెరుగులోని అదనపు పులుపుని తొలగించడానికి పెరుగు నుంచి నీటిని తొలగించాలి. పెరుగులో నీటిశాతం ఎక్కువగా ఉన్నప్పుడే వడకట్టాలి. తర్వాత మళ్లీ అందులో చల్లటి నీళ్లు పోసి చెంచాతో నెమ్మదిగా కలుపుతూ ఉండాలి. పెరుగును నీటితో కలుపుతున్నప్పుడు, పెరుగు మీగడ కరగకుండా జాగ్రత్త పడాలి. తర్వాత స్టయినర్ సహాయంతో పెరుగును వడకట్టి నీటిని వేరు చేయాలి. పెరుగు నుంచి నీరు బయటకు తీసిన తర్వాత ఒక గిన్నె నిండా చల్లని పాలు అందులో పోయాలి. అనంతరం పెరుగును 2-3 గంటలు అలాగే వదిలేయాలి. పెరుగు మొత్తాన్ని బట్టి పాలను వాడాలి. ఈ చిట్కా పెరుగులోని అదనపు పులుపును తొలగిస్తుంది.

# ప్రభుత్వానికి బెంగాల్ గవర్నర్ సైలెంట్ వార్నింగ్



శాంతియుత ప్రదర్శనలను ప్రభుత్వం అడ్డుకోకూడదని పశ్చిమబెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద్ బోస్ అన్నారు. కోల్‌కతాలో నేడు విద్యార్థులు తలపెట్టిన 'నబన్నా అభియాన్' ర్యాలీపై ఆయన స్పందించారు. 'ఆందోళనల అణచివేతకు ఆదేశాలు అందాయని తెలిసింది. ఒకసారి సుప్రీంకోర్టు వ్యాఖ్యల్ని గుర్తుంచుకోవాలి. శాంతియుత నిరసనకారులపై బలప్రయోగం చేయొద్దు. ప్రజాస్వామ్యంలో సైలెంట్ మెజార్టీ ఉండొచ్చు, కానీ సైలెన్సుడు మెజారిటీ ఉండొద్దు' అని ఆయన అన్నారు.



# కల్వల ప్రాజెక్టు మరమ్మత్తులు పూర్తి చేసే భాధ్యత కాంగ్రెస్ పార్టీది..

- రాజకీయ కోణంలో కాకుండా రైతుల గురించి ఆలోచిస్తాం.
- రైతులకు న్యాయం చేసేలా కృషీ చేస్తా.
- ఆందోళన వద్దు-ఆదుకునే భాధ్యత నాది.
- కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్.





జనసముద్రం న్యూస్ హుజురాబాద్ కల్వల ప్రాజెక్టు కింద ఉన్న రైతులకు న్యాయం జరిగేలా,త్వరలోనే నిర్మాణ పనులు జరిగేలా చూస్తానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు.రాజకీయ కోణంలో కాకుండా రైతులకు ఉపయోగపడే ప్రాజక్టుపరంగా మరమ్మత్తు పనులు పూర్తి చేస్తామని,రైతుల విషయంలో రాజకీయం చేయొద్దని అన్నారు.భారీ వర్షాలకు,వరదలకు ప్రాజెక్టు డ్యామేజ్ అయినప్పుడు అధికారంలో ఉన్న ఆనాటి ప్రభుత్వం వారు అప్పుడే మరమ్మత్తులు చేపట్టి ఉంటే ఇప్పటికీ కల్వల ప్రాజెక్టు కింద ఉన్న ఆయకట్టు రైతులకు ఉపయోగపడేదని అన్నారు.ప్రాజెక్టు కింద రైతులు,ఇతర జీవనవిధానం పై ఆధారపడి బ్రతికే వారు ఎవరు అధైర్యపడొద్దని సంభందిత అధికారులతో మాట్లాడి ప్రాజెక్టు సందర్శించి,మరమ్మత్తు పనులు పూర్తి చేస్తానని అన్నారు.రానున్న రెండు,మూడు రోజుల్లో ప్రాజెక్ట్ సందర్శించి పూర్తి వివరాలు అధికారుల ద్వారా అంచనావేసి మరమ్మత్తులు పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

## కలకత్తా మెడికల్ కాలేజ్ ట్రైనీ డాక్టర్ పై జరిగిన అత్యాచార బాధితురాలు కు న్యాయం జరగాలని నిరసన మరియు ర్యాలీ




ఎల్కతుర్తి ఆగస్టు 27 జనసముద్రం న్యూస్ కలకత్తా ఆర్.జి.కర్ మెడికల్ కాలేజీలో ట్రైనీ డాక్టర్ మౌనిత పై జరిగిన అత్యాచార బాదితురాలకు న్యాయం జరగాలని ఎన్ హెచ్ ఆర్ సి వారి ఆధ్వర్యంలో ఈరోజు ర్యాలీ నిర్వహించారు దేశవ్యాప్తంగా గత కొన్ని రోజులుగా కలకత్తా ఆర్జీకర్ మెడికల్ కాలేజ్ ట్రైనీ డాక్టర్ పై జరిగిన అత్యాచార ఘటన పై దేశవ్యాప్తంగా ధర్నాలు నిరసనలు జరుగుతున్న విషయం తెలిసినదే నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో ఈరోజు ఎల్కతుర్తి మండల కేంద్రంలో నిరసన తెలియజేశారు. అనంతరం ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా అధ్యక్షురాలు గుగులోతు కమలాబాయి మాట్లాడుతూ అత్యాచార నిందితున్ని కఠినంగా శిక్షించాలని అన్నారు. సమాజంలో స్త్రీ అంటే గౌరవం లేనివారు ఇలాంటి పనులకు పాల్పడుతున్నారని చట్టాలు మరింత వేగవంతం చేసి వారికి శిక్ష పడే విధంగా కృషి చేయాలని అన్నారు. ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్ ఇతర ఆరుగురు వ్యక్తులను విచారించి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కొట్టే రేణుక, చిలుముల భాగ్య, గమేరీ, సాతూరి రాజమౌళి గోడిశాల యాదగిరి గొర్రె మహేందర్ ,దగ్గు గోపాలరావు, గొర్రె కొమురయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 2 కర్ణాటకలో ఐ ఎఫ్ డబ్ల్యూ జె 78 జాతీయ కౌన్సిల్ మహాసభలను విజయవంతం చేయండి

–తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా



యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.27,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి:– దేశవ్యాప్తంగా సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఐ ఎఫ్ డబ్ల్యు జె )78వ జాతీయ కౌన్సిల్ సమావేశాలు కర్ణాటక రాష్ట్రంలోని తుంకూరు జిల్లా టిప్టూర్ రీజినల్ సెంటర్ లో సెప్టెంబర్ 2న జరుగుతాయని తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్. షానూర్ బాబా పిలుపునిచ్చారు.మంగళవారం రోజున జిల్లా కార్యాలయంలో జర్నలిస్టుల సమావేశంలో షానూర్ బాబా పాల్గొని మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో టిప్టూర్ లో రాష్ట్ర అధ్యక్షులు శివానంద్ తగ్గూర్ అధ్యక్షతన ఈ జాతీయ కౌన్సిల్ మహాసభలు మూడు రోజులు జరుగుతున్నాయని దేశంలో ఉన్న ఐఎఫ్డబ్ల్యూజే కమిటీ అనుబంధ సంఘాల రాష్ట్ర కమిటీ నాయకులు మరియు అన్ని జిల్లాల అధ్యక్షులు,కమిటీ సభ్యులు,హాజరవుతున్నారని ప్రతి ఒక్కరూ పాల్గొని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహమ్మద్ కాజఫసివుద్దీన్,జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నబత్తినీ మత్యాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ రహమాన్,జిల్లా కోశాధికారి బైరపాక సీరిల్,జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికొప్పుల శ్రీనివాస్,పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాలను అడ్డుకోవాలని ఎమ్మార్వోకు భూ నిర్వాసితుల వినతి.



జన సముద్రం జిల్లా ప్రతినిధి:: బస్వాపూర్ రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన భువనగిరి మండలం బిఎన్ తిమ్మాపురం భూ నిర్వాసితులకు ప్రభుత్వం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో ఇంటి స్థలాలను కేటాయించిన విషయం తెలిసిందే..అయితే 107 సర్వే నెంబర్లో లే అవుట్ చేపించి కేటాయించిన ఇంటి స్థలాల్లో కొంత భూమి కబ్జాకు గురవుతుందని భూ నిర్వాసితులు అన్నారు.కబ్జాలను అడ్డుకొని భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని స్థానిక ఎమ్మార్వో అంజిరెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఇంటి స్థలాల మధ్యలో పార్కుకు, పాఠశాలకు,ఆసుపత్రికి కేటాయించిన స్థలాలను టార్గెట్ చేస్తూ కొందరు కబ్జాకు పాల్పడుతున్నారని వాపోయారు. తమ వినతి మేరకు సానుకూలంగా స్పందించిన ఎమ్మార్వో తమకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.అధికారులను నమ్మి ముందుకెళ్తున్న తమకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బియన్ తిమ్మాపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

## తీహార్ జైలు నుంచి షరతులతో విడుదలైన కవిత సందర్భంగా భిఆర్ఎస్ పార్టీ సంబరాలు..



జన సముద్రం జిల్లా ప్రతినిధి: మార్చి 16 తారీకున అరెస్టు చేసి తిహార్ జైలుకి తరలించిన కల్వకుంట్ల కవిత మంగళవారం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు బెయిల్ లభించడంతో భారత జాగృతి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సుజిత్ రావు గారి ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో పటాకాయలు కాల్చి మిఠాయిలు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్రమంగా అరెస్టు చేసి కల్వకుంట్ల కవిత గారిని మానసికంగా ఇబ్బంది పెట్టడం ఇన్ని రోజులు తనకు బెయిల్ ఇవ్వకుండా జైల్లో గడిపేలా చేయుటము చాలా బాధకు గురి చేసిందని ఆయన అన్నారు. ఏది ఏమైనా సుప్రీంకోర్టు ఆదేశాలమేరకు బెయిల్ రావడం సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా నాయకులు మచ్చ చక్రవర్తి, తుంగతుర్తి సంతోష్ ,ఆకుల నరేష్ ,యాదవ్, చిన్నం ప్రభాకర్,భాను రిజ్వాన్, మండువా వినయ్,సిలువేరు శివ, జిల్లా మహేందర్. మరియు టిఆర్ఎస్ నాయకులు నక్కల చిరంజీవి ,గుండబోయిన సురేష్ యాదవ్, పుట్ట వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.



జన సముద్రం జిల్లా ప్రతినిధి: చౌటుప్పల పట్టణ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్ కూతురు ప్రణయ &భార్గవ్ గౌడ్ నూతన వధూవరులను భువనగిరి పార్లమెంటు సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ శ్రీ వెన్ రెడ్డి రాజుఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ MD బాబా షరీఫ్, కోరగొని లింగస్వామి, కొయ్యడ సైదులు, అంతటి బాలరాజు, బొడిగె బాలకృష్ణ, జిల్లా నాయకులు ఉబ్బు వెంకటయ్య,మొగుధాల రమేష్, చిలువేరు శ్రీశైలం, చెరుకు లింగస్వామి, ఆవుల యేసు యేజాస్, కరీం తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు..



జన సముద్రం జిల్లా ప్రతినిధి: భువనగిరి పట్టణం బ్రహ్మకుమారీస్ సెంటర్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి,శ్రీకృష్ణుడు యోగేశ్వరుడు సర్వగుణ సంపన్నుడు, తన జీవితం అందరికీ ఆదర్శం. అది గీతాచార్యుడు స్తితప్రజ్ఞుడు అని ఇంచార్జి భికే చంద్ర అక్కయ్య, తన ఉపన్యాసం లో పేర్కొన్నారు, చిన్నారులు శ్రీకృష్ణుడు, శ్రీరాధ వేష ధారణ విశేషంగా అలరించినది, ఈ కార్యక్రమం లో పీకేరామేశ్వర్, బాలేశ్వర్, ఐ వి ఎఫ్ వాణిజ్య కమిటీ అధ్యక్షులు కుకూటపు చంద్ర శేఖర్,కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, రిటైర్డ్ తహసీల్దార్, బ్రహ్మ చారీ, అరుణ, ప్రేమలత, ముత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు, చిన్నారులచే సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ విశేషంగా అలరించారు.

## నిండిన డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్.



కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (ఆగస్ట్:27) 124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గణేష్ నగర్ లో డ్రైనేజీ లైన్ నిండిపోయి పొంగుతుదన్న విషయాన్ని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ జి.ఎచ్.ఎం.సి సిబ్బందితో ఎయిర్ టెక్ యంత్రం సహాయంతో పూడికను క్లియర్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ లోని ప్రతి కాలనీకి రోడ్లు మరియు డ్రైనేజీ వంటి మౌలిక వసతులు కల్పిస్తున్నామని అన్నారు. రానున్న వినాయక మహోత్సవాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని తెలియచేసారు. కార్యక్రమంలో సంతోష్ ముదిరాజ్, శివరామకృష్ణ, నర్సింగ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మురళి కృష్ణ దేవాలయంలో ఘనంగా వేడుకలు..



జనసముద్రం జిల్లా ప్రతినిధి: శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా దివ్య జీవన శ్రీ మురళీకృష్ణ దేవాలయం విద్యానగర్ లో మురళీకృష్ణ స్వామి వారికి ఉదయం నుండి అభిషేకములు, అర్చనలు, మరియు సామూహిక సహస్ర పుష్పార్చన వివిధములకు విశేష పూజలు నిర్వహించి మూల విరాట్ స్వామి వారిని ప్రత్యేక అలంకరణ చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ మంచి కంటి వెంకటేశం, కార్యదర్శులు పసుపునూరి మనోహర్, కోశాధికారి జూలకంటి వెంకటరమణ మరియు ఆలయ ట్రస్ట్ సభ్యులు గంగం యాదగిరి రెడ్డి, జూలూరు కృష్ణమూర్తి, ఎరవెల్లి నవీన్ కుమార్, గుణ గంటి మల్లేశం, చింతపండు రాజు, జి శ్రీనివాస్ రెడ్డి, మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## ఆర్టిజన్ కార్మికులకు ఏ పీ ఎస్ ఈ బి రూల్స్ వచ్చేవరకు తమ పోరాటం ఆగదు

**- 1104 యూనియన్..**




జన సముద్రం జిల్లా ప్రతినిధి:- విద్యుత్ శాఖలో గత మూడున్నర సంవత్సరాల నుండి ప్రమోషన్లు లేక ఇబ్బంది పడుతున్న వివిధ హోదాలో ఉన్న ఉద్యోగులకు వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని యూనియన్లు యాజమాన్యాన్ని హెచ్చరించడంతో వెంటనే ప్రమోషన్ల ప్రక్రియ పూర్తి చేసారు. ఈ ప్రమోషన్ల ప్రక్రియలో యాదాద్రి జిల్లాలో వివిధ క్యాడర్ లో ప్యానల్ లో అప్రూవ్డ్అయిన సర్కిల్ లెవల్లో అకౌంట్స్ ఓ అండ్ ఎంమ్ స్టాఫ్ 8 మంది ఉద్యోగులకు. భువనగిరి డివిజన్ పరిధిలో ఓ, ఎం మ్ స్టాఫ్ 98 మంది ఉద్యోగులకు చౌటుప్పల్ డివిజన్ పరిధిలో ఓ, ఎం స్టాఫ్ 34 ఉద్యోగులకు ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టి పదోన్నతి కల్పించారు. మెరిట్ కం సీనియారిటీ ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని ఓసి, బీసీ అసోసియేషన్లు రూల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ పద్దతిలో ప్రమోషన్లు కల్పించాలని ఎస్సీ ఎస్టీ అసోసియేషన్లు కోర్టుకి వెళ్లడంతో గత మూడు నర్ర సంవత్సరాల నుండి ప్రమోషన్ల ప్రక్రియ ఆగిపోయి తాము ప్రమోషన్లు లేకుండానే కొంతమంది ఉద్యోగులు రిటైర్ అయ్యే పరిస్థితి వస్తుందని పదవి విరమణకు దగ్గర్లో ఉన్న ఉద్యోగులు వాపోతున్న సమయంలో విద్యుత్ శాఖలోని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యాజమాన్యానికి నోటీసు ఇవ్వడంతో పాటు ప్రభుత్వం నుండి సానుకూలంగా ఈ విషయం లో స్పందించినందుకు వెంటనే ఆడహాక్ ప్రమోషన్లు ఇవ్వడం జరిగింది. ఈ ప్రక్రియలో ప్రమోషన్లు పొందిన ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు . ఆర్టిజన్ కార్మికులకు ఏ.పీ.ఎస్.ఈ.బి. రూల్స్ వర్తింప చేయాలి విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్లకు విద్యుత్ ఉద్యోగులతో సమానంగా . ఏపీ ఎస్ ఈ బి రూల్స్ వర్తింప చేయాలని లేని పక్షంలో 1104 యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు పి యాదగిరి జిల్లా కార్యదర్శి ఎస్ అమర్నాథ్ తెలియజేశారు. గత పది 15 సంవత్సరాల నుండి విద్యుత్ శాఖలో పనిచేస్తున్న క్రింది స్థాయి విద్యుత్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని చెప్పి పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో అన్యాయం జరిగింది. కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తామని చెప్పి గత ప్రభుత్వం అటు ఇటు కాకుండా ఆర్టిజన్లు అని పేరు పెట్టి స్టాండింగ్ రూల్స్ అని ప్రైవేట్ కంపెనీలలో ఉండే విధంగా రూల్స్ పెట్టి 23,000 మంది కార్మికులను అన్యాయం చేశారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వంలోనైనా తమ జీవితాలలో వెలుగులు వస్తాయని ఆశగా ఎదురుచూస్తూ రెగ్యులర్ ఉద్యోగులతో పాటు సమానంగా పనిచేస్తున్న చాలీచాలని జీతాలతో నిత్యం ప్రమాదాలకు గురవుతూ దుర్భర పరిస్థితులలో జీవితాలను వెల్లదీస్తున్నారు. గత నాలుగేళ్ల నుండి పెండింగ్ లో ఉన్న ప్రమోషన్ల ప్రక్రియ ప్రారంభించి 2000 మందికి పైగా విద్యుత్ ఉద్యోగులకు ప్రమోషన్ వచ్చేలా చేసిన ఈ ప్రభుత్వమైనా ఆర్టిజన్లు అనే పేరు తొలగించి తమను కూడా రెగ్యులర్ విద్యుత్ ఉద్యోగులుగా చేస్తారని ఆశ గా ఎదురుచూస్తున్నారు.

## పివి శ్యాంసుందర్ జన్మదిన వేడుకలు.




జనసముద్రం జిల్లా ప్రతినిధి: బిజెపి రాష్ట్ర నాయకులు పి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ పి.వి. శ్యాంసుందర్ రావు జన్మదినోత్సవం పురస్కరించుకొని బిజెపి జిల్లా నాయకులు కొండం ఉపేందర్ గౌడ్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని రాయగిరిలో గలా సౌహృదయ అనాధ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ చందా మహేందర్ గుప్తా భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ మాయ దశరథ విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ శ్యాంసుందర్ రావు గారిని ఆ భగవంతుడు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో సుఖః శాంతులతో జీవించేలా దీవించాలని ప్రజల కొరకు ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు మునుముందు మరెన్నో కార్యక్రమాలు చేసే విధంగా ఆ భగవంతుడు శక్తినివ్వాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు రత్నపురం బలరాం భువనగిరి మున్సిపల్ కౌన్సిలర్ జనగాం కవిత నరసింహ చారి, బిజెపి నాయకులు కొండం ఉపేందర్ గౌడ్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి రత్నాపురం శ్రీశైలం,కృష్ణా చారి ,బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు బెజ్జంకి రామకృష్ణారెడ్డి, ఎదగాని సంతోష్, పొట్ట నవీన్ కుమార్, గోరుగంటి శివకుమార్, దేవరుప్పల పృథ్వీ అవిశెట్టి మల్లేష్ యాదవ్,బోయిని రవీందర్, ఆకుల మహేష్,బొజ్జ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన పేరుతో కార్మిక వర్గాన్ని మోసం చేస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం

**–సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు**







యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.27,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల కు సంక్షేమ బోర్డు నుండి వస్తున్న పథకాలను కార్పొరేట్ కాంట్రాక్టర్లకు ఈవ్వద్దని ధర్నా చెయడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో రాష్ట్రంలో ఉన్న కార్మిక వర్గాన్ని మోసం చేస్తూ సమస్యలను పరిష్కరించకపోగా కార్మికులపై దాడి చేస్తున్నదని,రాష్ట్రంలో అన్ని రంగాల కంటే భవననిర్మాణ రంగం పెద్దదని కార్మిక వర్గం ఎక్కువ భవనిర్మాణరంగం పైన ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని ప్రభుత్వ భవనాలు డ్యాములు బ్రిడ్జిలు ప్రాజెక్టులు ఓ పాటు ప్రైవేటుకు సంబంధించిన ఇండ్ల నిర్మాణం చేస్తూ వేలాదిమంది భవన నిర్మాణ కార్మికులు రాష్ట్రంలో ఉన్నారని అనేక పోరాటాల ఫలితంగా వచ్చిన సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేసుకున్న తర్వాత నేటి కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వంలో కార్మికులకు న్యాయం జరగలేదు సమస్యలు పరిష్కారం కాలేదని అనేక మాయమాటలు చెప్పి అధికారులకు వచ్చిన తర్వాత భవనిర్మాణ కార్మికులకు వస్తున్న సంక్షేమ పథకాలు కాంట్రాక్టు కంపెనీలకు అప్పజెప్పాలని ఈ రోజున వేలంపాట వేయడానికి చూస్తున్నదని పెట్టుబడిదారులకు కాంటాక్టకు కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాసే విధానాలే అవలంబిస్తున్నదని గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా లేదని జిల్లాలో అనేక రకాలైన క్లెయిమ్స్ యాక్సిడెంట్ మ్యారేజ్ గిఫ్ట్ పిల్లల స్టైప్ పండు కార్డ్స్ పెండింగ్ లో ఉన్నాయని డి సి ఎల్ లా ఆఫీసులో తిరిగినా కానీ పరిష్కారం చేయలేని ఈ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం ఏ మాత్రం ఆలోచన లేదని భవన నిర్మాణ కార్మికుల సెజ్ ద్వారా వస్తున్న డబ్బులను ఇతర రంగాలకు ఉపయోగించుకుంటూ భవాని నిర్మాణ కార్మికులను పట్టించుకోవడంలేదని ఇలాంటి విధానాలకు వ్యతిరేకంగా భవనిర్మాణ కార్మికులు ఐక్యంగా పోరాటాలు చేయాలని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ,తెలంగాణ భవన నిర్మాణ కార్మిక యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కూరెల్ల నరసింహ,ఎస్ కే శ్రీనివాస్,శివకుమార్, మారయ్య, యేల్లయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## బీబీనగర్ ఎయిమ్స్ ను సందర్శించిన హుస్సేన్ నాయక్



యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.27,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలోని ఎయిమ్స్ ఆసుపత్రిని మంగళవారం రోజున జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ సందర్శించారు. ఎయిమ్స్ ఆవరణలో డైరెక్టర్ వికాస్ భాటియా ఆధ్వర్యంలో వారికి ఘనస్వాగతం పలికారు.ఎయిమ్స్ ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ అలవాటుతో మీ జీవితాలు నాశనం అవుతాయి: హుజూరాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి



విద్యార్థి దశ నుండే కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఈ సమయంలోనే మీరు తీసుకునే నిర్ణయం మీ జీవితాలను మలుపు తిప్పుతుందని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి, అన్నారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో డ్రగ్స్, సైబర్ నేరాల అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థి దశలోనే ప్రతి ఒక్క యువకుడు మంచి అలవాట్లను అలవర్చుకోవాలని మీరు వేసే అడుగు మీ జీవితాన్ని మార్పు చేస్తుందని ఇది గమనించి బంగారు భవిష్యత్తు కొరకు మంచి పునాది నిర్మించుకొని జీవితంలో ముందుకు సాగాలని ఆయన విద్యార్థులకు సూచించారు. డ్రగ్స్ మనిషిని మృగాన్ని చేస్తాయని, మొదట హాయిగానే ఉంటుందని ఆ తర్వాతే పతనం ప్రారంభమవుతుందని డ్రగ్స్ కు బానిస అయితే మీరు నాశనం అవడమే కాకుండా మీ కుటుంబాన్ని కూడా నాశనం చేసినవారు అవుతారని ఏసీపి శ్రీనివాస్ జి, విద్యార్థులకు తెలిపారు. సమాజంలో రోజు రోజుకు జరుగుతున్న సైబర్ మోసాలను మీరు చూస్తున్నారు అని సైబర్ కేటుగాళ్లకు మహా మేధావులే బలైపోతున్నారని అలాంటిది కేవలం వ్యవసాయం మీద ఆధారపడి జీవించే ఒక రైతు మోసపోవడం పెద్ద సమస్య కాదని మీరంతా కూడా రైతు నేపథ్యం ఉన్న కుటుంబం నుంచే వచ్చిన విద్యార్థులు ఎక్కువగా ఉన్నారని మీరందరూ కూడా మీ తల్లిదండ్రులకు సైబర్ నేరాల పట్ల జరుగుతున్న మోసాలను వివరించి చెప్పాలని వారికి సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇస్తున్న ఎన్నో సంక్షేమ పథకాలను బ్యాంకు అకౌంటు ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇస్తున్న ఎన్నో సంక్షేమ పథకాలను బ్యాంకు అకౌంట్ ద్వారా అందచేస్తారని వారి ఖాతాలో డబ్బు జమ కాగానే కేటుగాళ్లు వల పన్నుతారని రైతును మోసం చేయడానికి ప్రయత్నాలు చేస్తారని వాటికి మీ తల్లిదండ్రులు ఎలాంటి సమాధానం ఇవ్వకుండా మీరు జాగ్రత్తగా చూసుకోవాలని వారికి తెలిపారు. ముఖ్యంగా మనిషి జీవితంలో సెల్ ఫోన్ ఒక భాగం అయిపోయిందని దానిని మంచికి వినియోగించుకుంటే నష్టం లేదని అనవసరమైన యాప్స్ డౌన్లోడ్ చేసుకొని జీవితాలు నాశనం చేసుకోవద్దని ఇప్పటికే ఎంతోమంది ఆన్లైన్ గేమింగ్ ద్వారా లక్షల రూపాయలు అప్పులు చేసి ప్రాణాలు తీసుకున్నా ఘటనలు మనం ప్రతిరోజు చూస్తున్నామని మీరు కూడా అలాంటి వాటి ఉచ్చులో పడకూడదని వారికి తెలిపారు. మీ నడవడిక మంచిగా ఉంటే మీ కుటుంబం బాగుంటుందని మీపై నమ్మకం పెట్టుకున్న మీ తల్లిదండ్రులను ఎలా రక్షించుకుంటారో అది మీ మీదనే ఆధారపడి ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ సిఐ వర గంటి రవి, ఎస్సై టి వివేక్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ బాబు, చాణిక్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ దబ్బేట రవీందర్, పలువురు పోలీస్ సిబ్బంది సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు...

# రైతులకు నాణ్యమైన పురుగు మందులను మాత్రమే అమ్మాలి.

**– కోదాడ ఏ డి ఏ ఎల్లయ్య**




జన సముద్రం న్యూస్ మునగాల ప్రతినిధి ఆగస్టు 27 మునగాల మండలంలోని మునగాల రైతు వేదికలో మునగాల మండల వ్యవసాయ శాఖ డీలర్ల సమీక్ష సమావేశం లో కోదాడ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు డి ఎల్లయ్య పాల్గొన్నారు. డీలర్ల ను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులను, పురుగుమందులను మాత్రమే అమ్మాలి అని, రికార్డులను సరిగా నమోదు చేయాలని చట్టప్రకారం నడుచుకోవాలని కోరారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులలో రైతులకు అవసరమైన మందులను మాత్రమే ఇవ్వాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. రాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు, డీలర్లు, ప్రసాదు, రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

# బీబీనగర్ పట్టణంలో గల పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన కాంగ్రెస్ నాయకులు




యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.27,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణ తాజా మాజీ ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి,టంటం భార్గవ్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి,బీబీనగర్ లోని కెమికల్ ఫ్యాక్టరీలు మరియు డంపింగ్ యార్డు సమస్య,బీబీనగర్ పెద్ద చెరువులో కలుస్తునటువంటి మురికి నీటిని చెరువులో కలవకుండా ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుండి మండల తహసీల్దార్ ఆఫీస్ వరకు అండర్ డ్రైనేజీ ఏర్పాటు,అదేవిధంగా పాత బ్రిడ్జి దగ్గర చిన్నేరు వాగు పై రైల్వే వారు తొలగించిన కల్వర్టు పునర్నిర్మాణం కొరకు ఎమ్మెల్యే ధృషికి తీసుకెళ్లటం జరిగింది.ఎమ్మెల్యే వెంటనే స్పందించి సెప్టెంబర్ 2 వ తేదీన బీబీనగర్ కి విచ్చేసి సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కారం చేస్తాము అని చెప్పటం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ కో ఆర్డినేటర్ బింగి జంగయ్య యాదవ్,గొలనుకొండ భాస్కర్ తదితరులు పాల్గొనటం జరిగింది.

# బిజెపి తెలంగాణ అధ్యక్ష పదవి బండి సంజయ్ వైపు మళ్లీ మొగ్గుచూపుతున్న అగ్ర నాయకత్వం



జనసముద్రం న్యూస్ కరీంనగర్ ఆగస్టు 27 తెలంగాణ బీజేపీ నాయకత్వం మళ్లీ బండి సంజయ్ చేతుల్లోకి రానుందా? తెలంగాణ సారథ్య పగ్గాలను ఆయనకు ఇవ్వడమే సరైనదని భావిస్తోందా.? రాజకీయంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ లను ఎదుర్కొనే సత్తా సంజయ్ కే ఉందని భావిస్తోందా..? సామాజిక సమీకరణాల ప్రకారంగానూ బండిని నడిపించగల సామర్థ్యం సంజయ్ కే సొంతమని భావిస్తోందా? ఈ ప్రశ్నలన్నింటికి ఔననే సమాధానాలు వస్తున్నాయి. తెలంగాణ బీటీపీ అధ్యక్షుడిగా, కేంద్ర మంత్రిగా రెండు కీలక బాధ్యతల్లో ఉన్న కిషన్ రెడ్డి స్థానంలో మళ్లీ కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను నియమించే దిశగా ప్రయత్నాలు సాగుతున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

**(దక్షిణాదిన దుమ్ము చూపేలా)**

దశాబ్దాలుగా ప్రయత్నాలు సాగిస్తున్నా. దక్షిణాదిన బీజేపీ పుంజుకోలేక పోతోంది. కర్నాటకలో బలపడినట్లే కనిపించినా.. అధికారం కోల్పోయింది. ఇక ఏపీలో టీడీపీ–జనసేన పొత్తుతోనే కాస్త ఉనికి, తమిళనాడులో ఆ పార్టీకి చోటే లేదు. కేరళలో ఎలాగో సురేశ్ గోపీ గెలిచినా ఆయన సినిమాలు ముఖ్యకుంటూ గోడమీద పిల్లిలా వ్యవహరిస్తున్నారు. కానీ, తెలంగాణ వీటన్నిటికీ భిన్నం. 2020–23 మధ్య బండి సంజయ్ సారథ్యంలో బీజేపీ తెలంగాణ ఉవ్వెత్తున్న లేచింది. దుబ్బాక,హుజుర్ నగర్ లలో గెలిచింది. జీహెచ్ఎంసీని కైవసం చేసుకునేలా కనిపించింది. ఇదే ఊపులో అసెంబ్లీ ఎన్నికల్లోనూ ప్రభావం చూపేలా కనిపించింది. అయితే, సరిగ్గా ఎన్నికలకు నాలుగు నెలల ముందు సంజయ్ ను తప్పించిన బీజేపీ. పెద్ద పొరపాటు చేసింది. 8 సీట్లకే పరిమితమైంది. మరో 17 చోట్ల రెండో స్థానంలో నిలిచింది. అదే సంజయ్ ను కొనిసాగించి ఉంటే ఫలితాలు భిన్నంగా వచ్చేనని చాలామంది. వ్యాఖ్యానించారు. అంటే బీజేపికి దక్షిణాదిలో ఉన్న బలమైన, ప్రకాదరణ ఉన్న నాయకుడు బండి సంజయ్ అనడంలో సందేహం లేదు.. సంజయ్ తప్పించడం ఎంత పొరపాటో బీజేపీ జాతీయ నాయకత్వం గుర్తించిందని.. అందుకే ఆయనను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా తిరిగి నియమించే అంశాన్ని పరిశీలిస్తోందని చెబుతున్నారు. అయితే, పార్టీ నాయకత్వం మాటే శిరోధార్యంగా భావించే సంజయ్ మాత్రం తనకు వచ్చిన అవకాశమే ముఖ్యమనే ధోరణితో ఉన్నారు. కాగా, సంజయ్ ను తిరిగి నియమించడం వెనుక బీజేపీ అగ్ర నాయకత్వం ఆలోచన మరోలా కూడా ఉంది. బీసీ అందులోనూ తెలంగాణలో ప్రధాన సామాజిక వర్గం అయిన మున్నూరు కాపు వర్గానికి చెందిన సంజయ్ కు పెద్దపేట వేయడం ద్వారా అత్యధికంగా ఉన్న ఆయా వర్గాల ఓట్లను పొందాలని చూస్తోంది. ఇప్పటికే ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగల మద్దతు పొందిన కాషాయ పార్టీ, ఇక బీసీలనూ తన వైపు తిప్పుకొంటే తెలంగాణలో తిరుగుండదని భావిస్తోంది. 2028 ఎన్నికల నాటికి ఈ మేరకు బలోపేతం అన్నాలని చూస్తోంది.?

**(తెలంగాణ పార్టీలోనూ పోటీ లేనట్లే)**

మరోసారి రాష్ట్ర పార్టీ వర్గ అప్పగించే అంతిలపై పెద్దగా పోటీలెనట్లు వెబుతున్నారు. మరో తెలంగాణ బీసీ నాయకుడు పోటీ పడినా.. ఆయన సంజయ్ ఆర్మ్ నుంచి ఎరిగినవారు. పార్టీ సిద్ధాంతాలయు పూర్తిగా నమ్మే వ్యక్తి కావడంతో దూకుడు పోరాట పటిమ కలిగిన సంజయ్ కి మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తుంది..

# విషజ్వరాలను అరికట్టాలి,ప్రభుత్వ హాస్పటల్లో అన్ని రకాల జబ్బులకు వైద్యంఅందించాలి

**– తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.27,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి:– రాష్ట్ర వ్యాప్తంగా ప్రబలుతున్న విషజ్వరాలను అరికట్టి అన్ని ప్రభుత్వ హాస్పటల్లో అన్నిరకాల జబ్బులకు వైద్యం అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా ఒక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.జిల్లాలో అనేక మారుమూల గ్రామాలలో కూడా డెంగ్యూ,మలేరియా,టైపాడ్,చికెన్ గున్యా లాంటి విషజ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు.ప్రభుత్వ దవఖానలో జ్వరాలు వచ్చినప్పుడు ప్రజలు టెస్టుల కోసం పోతే అన్ని రకాల టెస్టులు చేయకపోవడంతో డెంగ్యూ టెస్టు చేయడానికి కిట్లు లేకపోవడంతో వేలాది రూపాలు ప్రవేటు ల్యాబ్ లలో పెట్టి టెస్టులు చేయించుకోలేక,డెంగ్యూ జ్వరం వస్తే వైద్యము ప్రభుత్వ హాస్పిటల్స్ లో



ఇవ్వకపోవడంతో లక్షలాది రూపాయలు పెట్టి ప్రైవేటు హాస్పిటల్స్ లో వైద్యం చేసుకోలేక అనేకమంది పేదలు,వ్యవసాయ కూలీలు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం అన్ని ప్రభుత్వ హాస్పటల్లో అన్నిరకాల టెస్టులు చేసి వైద్యం అందించాలని నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విషజ్వరాలతో బాధపడుతున్న ప్రజల్ని పట్టించుకోని వెంటనే మారుమూల గ్రామాలలో కూడా హెల్త్ క్యాంపులు ఎమర్జెన్సీగా పెట్టాలని సూచించారు.ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం సరిగా పట్టించుకోవట్లేదని ఇప్పటికైనా హాస్పిటల్లో అన్నిరకాల డాక్టర్లు నియమించాలని, వస్తున్న జబ్బులకు అనుగుణంగా వైద్యం అందించి సంబంధించిన మందులు కూడా ఇవ్వాలని అన్నారు.లేనిచో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# రుణమాఫీ అందరికీనా? లేక కొందరికి మాత్రమేనా?

**– రుణమాఫీ అందని వారి సందేహం.**

జన సముద్రం ఆగస్టు 27 బ్యూరో చీఫ్ ఏపీ,& టి జి. గత రెండు దశాబ్దాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ & తెలుగు రాష్ట్రాలలో ప్రధాన రాజకీయ పార్టీలు రుణమాఫీ హామీల వరాలు కురిపించడం తద్వారా ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం జగమెరిగిన సత్యమే, ప్రభుత్వ ఏర్పాటు అనంతరం రుణమాఫీ సరైన రీతిలో అమలు జరగని విషయం కూడా విచిత్రమే, ఇది ఇలా ఉండగా2014 రుణమాఫీ హామీతో రెండు తెలుగు రాష్ట్రాలలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు హామీ ఇచ్చిన ప్రకారం రెండు తెలుగు రాష్ట్రాలలో రుణమాఫీ సక్రమంగా అమలు జరపలేకపోయాయి. రుణమాఫీ అమలు విషయంలో ప్రభుత్వాలు అనేక ఒడిదుడుకులు ఎదుర్కోవలసి వచ్చింది. రుణాలు చెల్లించాల్సిన వారు ఒక రాష్ట్రంలో ఉంటే భూములు మరొక రాష్ట్రంలో ఉన్నాయని పైకి చెబుతున్నప్పటికీ, రుణమాఫీ అందకపోవడానికి కేవలం ఈ కారణం మాత్రమే అని చెప్పడానికి వీలు లేని పరిస్థితులు కొన్ని ప్రదేశాలలో జరిగిన మాట వాస్తవమే, ప్రాథమిక సహకార సంఘాలు రాజకీయాలతో ముడిపడి ఉన్న కారణంగా, ఆ సంఘాలలో పదవులలో ఉన్నవారు మరియు పనిచేస్తున్న కొద్దిమందిఉద్యోగుల నిర్వాకం వల్ల కూడా రుణమాఫీ అందరికీ లభించడం లేదని తెలుస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో2004 శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జరిగినరుణమాఫీలో అధిక శాతం మంది ప్రజలకు లబ్ధి చేకూరిందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. రుణమాఫీ విషయంలో ఈనెల 23 నుండి 30వ తేదీ వరకు ప్రభుత్వపరంగానిర్వహిస్తున్న సమావేశాలలో రుణమాఫీ అంద ని వారి అభిప్రాయాలను కూడా స్వీకరించి అందరికీ రుణమాఫీ అందేటట్లు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రాజకీయ ప్రహసనాల వల్ల 2004 నుండి 20 24 వరకు రుణమాఫీ పొందినవారే పేర్ల మార్పు తోమళ్లీమళ్లీ వారికే లబ్ధి చేకూరాకుండా చర్యలు తీసుకోవాలని రుణమాఫీ అందరి వారు కోరుతున్నారు.

# రుణమాఫీ రెండు లక్షల రూపాయలు ప్రతి రైతు ఖాతాలో జమ చేయాలి...

**– సిపిఎం మండల నాయకులు..**



దామరచర్ల మండలం.ఆగస్టు 27.(జనసముద్రం న్యూస్): మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారికి ప్రతి రైతు ఖాతాలో రెండు లక్షల రుణమాఫీ నిధులను జమ చేయాలని మెమోరాండం అందజేశారు,అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాలోత్ వినోద్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కాకుండా మాట తప్పి రుణమాఫీ విషయంలో కొన్ని షరతులు పెట్టి కట్ ఆఫ్ డేట్ అని ఆధార్ కార్డు,రేషన్ కార్డు లింకులు పెట్టి ఏకకాలంలో చేస్తామని మూడు విడుదల మార్చినప్పటికీ ఇప్పటికీ రాష్ట్రంలో 45 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ వర్తించిందని ఇంకా 55 శాతం మంది రైతులు రుణమాఫీ కాక తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు,వెంటనే ప్రభుత్వం స్పందించి ఆలోచించి బేషరతుగా ప్రతి ఒక్క రైతు ఖాతాలో రెండు లక్షల రూపాయలు వారి అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు,అదేవిధంగా రెన్యువల్ చేయని ఎన్ పి ఏ అయినా రైతులకు కూడా రెండు లక్షల రుణమాఫీ వర్తించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు,ముఖ్యంగా ఈ సీజన్ వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగి నేటికి 2 నెలలు కావస్తున్న ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను జమ చేయకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు,కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో బాధిత రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు.

ఇట్టి కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పాపా నాయక్,రైతు సంఘం నాయకులు ఎర్రా నాయక్,సిఐటియు నాయకులు బైరం దయానంద్,పార్టీ మండల కమిటీ సభ్యులు ఖాజా మొహిద్దిన్,విజయ్ మరియు రైతులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని,లక్ష్య సాధనకు నిరంతర కృషి చేయాలని


**– డిఇఓ గోవిందరాజులు**



వెల్దండ,ఆగస్టు,28(జనసముద్రం న్యూస్) కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డీఈఓ గోవిందరాజులు ఆకస్మిక తనిఖీ చేశారు,తరగతి గదిలో పిల్లలకు ప్రశ్నలేస్తూ,సమాధానాలు రాబట్టారు,పాఠశాలలో వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ చదువుతోనే అభివృద్ధి అని, చదువుతోనే సమాజంలో గౌరవమని అన్నారు. చదువును కష్టంతో కాక ఇష్టంగా చదవాలన్నారు. పరిశుభ్రతను పాటించాలన్నారు. విద్యార్థుల చదువుకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని, సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# ఇందుర్తిలో ఓపెన్ జిమ్ కు భూమి పూజ..

**– ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి..**




చిగురుమామిడి జన సముద్రం న్యూస్ ఆగస్టు 27:ప్రజల ఆరోగ్యమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి తెలిపారు.మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో 5లక్షల రూపాయలతో నిర్మించనున్న ఓపెన్ జిమ్ కు అధికారులతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఓపెన్ జిమ్ లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.బహిరంగ ప్రదేశాల్లో పేద,మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా ఓపెన్ జిమ్ లను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు.మండలంలోని 9గ్రామాలకు ఒక్కో గ్రామానికి ఓపెన్ జిమ్ నిర్మాణం కోసం 5లక్షల రూపాయలను మంత్రి పొన్నం ప్రభాకర్ మంజూరు చేసినట్లు తెలిపారు.మంత్రి పొన్నం ప్రభాకర్ కు గ్రామస్తులు,పార్టీ కార్యకర్తలు,అభిమానులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇందుర్తి స్పెషల్ ఆఫీసర్,ఎంపీవో బండ రాజశేఖర్, ఇందుర్తి గ్రామ కార్యదర్శి ఇనుకొండ వెంకటరమణ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపూల నరేందర్ పటేల్,మాజీ సర్పంచ్ పుల్లూరి రాజు, స్పోర్ట్స్ అథారిటీ కమిటీ వెన్న రాజు,మహేందర్,డాక్టర్ రాజేందర్,చింతపూల సాయన్న, బుర్ర లక్ష్మణ్,రాజయ్య,మాజీవార్డు సభ్యులు అందే సురేష్,చెల్పూరి విష్ణుమాచారి,సంపత్ కుమార్, ఓగులాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండ్ర అనిల్, బొడ్డు ప్రశాంత్,ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీ, పరశు రాములు,సురేష్, మామిడాల రాజశేఖర్,గంగిపెల్లి సురేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# జిట్టా బాలకృష్ణారెడ్డిని పరామర్శించిన ఎంపీ చామల,ప్రభుత్వ విప్ బీర్ల




యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.27,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి తెలంగాణ ఉద్యమ నేత జిట్టా బాలక్రిష్ణ రెడ్డిని సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ లో పరామర్శించిన భువనగిరి పార్లమెంటు సభ్యులు చామాల కిరణ్ కుమార్ రెడ్డి మరియు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య,అది శ్రీనివాస్.అనంతరం వారు జిట్టా కుటుంబసభ్యులతో మాట్లాడారు.జిట్టా కోలుకుంటున్నారని వైద్యులు తెలిపారని వారు అన్నారు.తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.జిట్టాకు మంచి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.ఆయన కోలుకునే వరకు తాము అండగా ఉంటామని వారు తెలిపారు.

# కవితకు సుప్రీం కోర్టులో బెయిల్ మంజూరు

**– ఈ మూడు అంశాలే బెయిల్ ఇవ్వటానికి కారణం**

జనసముద్రంన్యూస్, ఆగష్టు 27. ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఈడీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అందుకు కోర్టు మూడు అంశాలను పరిగణనలోకి తీసుకుంది. సీబీఐ తుది ఛార్జిషీట్ దాఖలు చేయడం, ఈడీ దర్యాప్తు పూర్తి చేయడంతో కవిత జైలులో ఉండాల్సిన అవసరం లేదని పేర్కొంది.మహిళగా కూడా పరిగణించి బెయిల్ ఇస్తున్నట్లు ద్విసభ్య ధర్మాసనం తెలిపింది. కాగా కవిత గత 5 నెలలుగా తీహార్ జైలులో ఉన్నారు.




# ఘనంగా పివి శ్యామ్ సుందర్ రావు జన్మదిన వేడుకలు





యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.27,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్:–బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ అధ్యక్షులు పివి శ్యామ్ సుందర్ రావు జన్మదిన సందర్భంగా రాయగిరిలో సహృదయ అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం మరియు బీబీనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు ఎయిమ్స్ హాస్పిటల్ ఆవరణలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.అనంతరం శ్యామ్ సుందర్ రావుని కలిసి వారితో కేక్ కటింగ్ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పొట్ట నవీన్ కుమార్,దేవరుప్పుల శ్రీధర్,దేవరుప్పుల పృథ్వీరాజ్,వెంపటి సుదర్శన్,దీకొండ సత్యనారాయణ,శివగోని,పొట్ట మహేశ్, గణేష్, గోరకంటి శివకుమార్,పొట్ట ప్రవీణ్, శివ, నాని, నరేష్, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మిక సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా పొన్నం శ్రీనివాస్...

- ఉపాధ్యక్షులుగా కయ్యం వెంకటేష్,ప్రధాన కార్యదర్శిగా తోట లక్ష్మణ్..
- సహాయ కార్యదర్శి నాంపల్లి సురేష్, కోశాధికారిగా ఈగ వెంకటేష్, ఆర్గనైజర్ గా పొన్నం శేఖర్...






చిగురుమామిడి:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల ఆటో కార్మిక సంక్షేమ సంఘం జేఏసీ అధ్యక్షులు మద్దెల రాజేందర్ సమక్షంలో ఆటో కార్మిక సంక్షేమ సంఘం మండల కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా పొన్నం శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కయ్యం వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా తోట లక్ష్మణ్, సహాయ కార్యదర్శిగా నాంపల్లి సురేష్, కోశాధికారిగా ఈగ వెంకటేష్, ఆర్గనైజర్ గా పొన్నం శేఖర్, కార్యవర్గ సభ్యులుగా ఎండి అన్వర్,లొకిని రమేష్,గుళ్ల సంపత్ లను ఎన్నుకున్నట్లు అధ్యక్షులు మద్దెల రాజేందర్, మానకొండూరు నియోజకవర్గం అధ్యక్షులు అంతగిరి సంపత్ లు తెలిపారు. వెయ్యి కోట్లతో ఆటో కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి..12వేల భృతికి బదులుగా 20అందజేయాలని డిమాండ్..మృతి చెందిన ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి..చిగురుమామిడి జనసముద్రం న్యూస్ ఆగస్టు 27:రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులో కల్పించిన ఉచిత ప్రయాణంతో ఆటో కార్మికుల జీవనం భారంగా మారిందని ఆటో యూనియన్ జెఎసి అడహక్ కమిటీ చైర్మన్ మద్దెల రాజేందర్, కమిటీ సభ్యులు అంతగిరి సంపత్ లు ఆవేదన వ్యక్తం చేశారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆటో కార్మికులకు ప్రభుత్వం రూ.12వేలు చేయూతగా అందిస్తామని ఇచ్చిన హామీకి బదులుగా రూ.20వేలు అందించాలని డిమాండ్ చేశారు.జీవనం భారంగా మారి మృతిచెందిన ఆటో కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం చేయుతనందించి ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పొన్నం శ్రీనివాస్,కయ్యం వెంకటేష్,తోట లక్ష్మణ్, నాంపల్లి సురేష్,ఈగ వెంకటేష్,పొన్నం శేఖర్,ఐలేష్,మారం సంపత్, ఆటో డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎవరెన్ని కుట్రలు చేసినా చివరికి న్యాయమే గెలిచింది..

- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్..





హుజురాబాద్/ ఆగస్టు 27(జనసముద్రం): ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేసి రిమాండ్ చేసి ఐదు నెలల తర్వాత బెయిల్ రావడంతో హుజురాబాద్ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు.ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్ లు మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీకి ఉద్యమాలు, జైలు కొత్త కాదని ఎవరిని కుట్రలు చేసినా బీఆర్ఎస్ పార్టీ ఔన్నత్యాన్ని తగ్గించలేరని అన్నారు. కుట్రపూరితంగా కవితను జైలుకు పంపినప్పటికీ చివరికి న్యాయమే గెలిచిందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల నుంచి దూరం చేయడం ఎవరికి సాధ్యం కాదని, బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ ప్రజల మధ్యలో అనే విషయాన్ని మర్చిపోవద్దు అన్నారు.రానున్న రోజుల్లో కేసీఆర్ ఆధ్వర్యంలో మరింత ఉత్సాహంగా ముందుకు సాగుతామని, ఇకపై వచ్చే ప్రతి ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చూపిస్తామని అన్నారు.
ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్,అపరాధ ముత్యం రాజు, కొండ్ర నరేష్, ఇమ్రాన్, ముక్క రమేష్ కేశిరెడ్డి లావణ్య, మారేపల్లి సుశీల, డాక్టర్ ఐలయ్య, ఒంటెల రాజిరెడ్డి, సమ్మయ్య, పంజాల శ్రీధర్, సారయ్య లతో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దళిత బంధు సాధన సమితి.

- జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి దళిత బంధు లబ్ధిదారులు.
- సబ్ కలెక్టర్ లింగ్యా నాయక్ గారికి వినతి పత్రం అందజేసిన దళిత బంధు లబ్ధిదారులు.



(జనసముద్రం న్యూస్ ఆగస్ట్27) దళిత బంధు సాధన సమితి జిల్లా కన్వీనర్ ఎరన్ పల్లి శ్రీనివాస్, సలహాదారులు ముజాహిద్పూర్ పెంటయ్య, రామన్న మాదిగ, దేవినోని గుడా వెంకటన్నలు అశోక్ కో కన్వీనర్ చౌడాపూర్ వికారాబాద్ జిల్లా మాట్లాడుతూ గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పైలెట్ ప్రాజెక్టు క్రింద చేపట్టిన దళిత బంధు రెండో విడతగా కలెక్టర్ ఆధ్వర్యంలో లబ్ధిదారులను గుర్తించి ఎంపిక చేసి దళిత బంధు అకౌంట్ మరియు బెనిఫిషర్ ఐడి కూడా ఏర్పాటు చేయడం జరిగింది. తదనంతరం ఎలక్షన్ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత లబ్ధిదారులకు నిధులు విడుదల చేయాల్సి ఉ ండగా ఇట్టి విషయాన్ని ఎటువంటి ఉసు ఎత్తకుండా దళితులకు ఉపయోగపడే సంక్షేమ కార్యక్రమాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తా ఉన్నదీ కాబట్టి ఇది సరైన పద్ధతి కాదని స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన కూడా దళితులకు ఎటువంటి ఆర్థిక స్వేచ్ఛ ఇప్పటికి రాలేదని, ఇట్టి విషయాన్ని ప్రస్తుత ప్రభుత్వం అటువంటి ఆలోచన చేయకుండా ఎంపికైన దళిత బంధు లబ్ధిదారులకు వెంటనే నిధులు విడుదల చేయాలని లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున రోడ్డుపైకి వచ్చి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని దళితులను దగా చేస్తారా? దళిత బంధు పై రాజకీయ రంగులు పూయకండి, దళితుల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వాలు పని చేయాలి, కలెక్టర్ గారి ఆధ్వర్యంలో ఎంపిక చేయబడిన దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలి, దళిత బంధు నిధులు విడుదల చేసి వారి జీవితాలు వెలుగు నింపాలి చేయలేని పక్షంలో తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టడానికి కూడా వెనకడుగు వేసేది లేదని ఈ సందర్భంగా గుర్తు చేస్తా ఉన్నాం, కార్యక్రమంలో కో ఎల్. దత్తు, డబ్బు శ్రీనివాస్, శేఖర్, జట్టిగాల్ల వెంకటయ్య, దౌల్తాబాద్ హనుమంతు, చిట్యాల శ్రీనివాస్, సుదర్శన్, మొగిలిగిద్ద గిరి, మంది పాల్ కుమార్ కొత్తపల్లి శీను వరిగి శ్రీను,చెవుల చెన్నయ్య, శ్రీనివాస్,శివకుమార్, నరేష్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పోగొట్టుకున్న ఫోన్లు బాధితులకు అప్పగించిన పోలీసులు




యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.27,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణానికి చెందిన షేక్ సలీం,మహేష్ లకు చెందిన మొబైల్ ఫోన్లు పోవడంతో భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు మొబైల్ ఫోన్ల వివరాలు సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసి ఐఎంఈఐ నెంబర్స్ ఆధారంగా మొబైల్స్ ఆచూకీ కనిపెట్టి బాధితులకు మొబైల్స్ లను పోలీసులు అప్పగించారు.మొబైల్ ఫోన్ల ఆచూకీ కోసం కృషిచేసిన భువనగిరి క్రైమ్ కానిస్టేబుల్ జి.చెన్నకేశవులును భువనగిరి రూరల్ ఎస్సై సంతోష్ కుమార్ అభినందించారు.

# అవని ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల పెన్నులు పంపిణీ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 27 మహబూబాబాద్ జిల్లా కొరవి మండలంలో కురవి ఎం పి ఎస్ ఎస్ పాఠశాలలో అవని ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పెన్సిల్లు పంపిణి చేశారు.ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ అతిథిగా వచ్చి పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులకు ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు కార్యక్రమంలో అవని ఫౌండేషన్ చైర్మన్ గుండెబోయిన వెంకన్న డైరెక్టర్ గుండెబోయిన చిన్నా కమిటి సభ్యులు షేక్ జాని, వడ్డేపల్లి వెంకన్న మరియు కురవి ఎస్సై సతీష్ కాంగ్రెస్ మండల కార్యదర్శి మోహన్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు శ్రీను మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తయ్యేదెన్నడు?



జన సముద్రం న్యూస్, ఆగస్టు 27 (భద్రాచలం) : భద్రాచలంలో ఎస్సీ కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేస్తే దళితులకు ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో మాజీ శాసన సభ్యులు సున్నం రాజయ్య 42 లక్షల రూపాయలను మంజూరు చేశారని, కానీ ఏళ్ళు గడుస్తున్నా ఇంకా నిర్మాణం పూర్తి కాకపోవడం విచారకరమని, త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్రాజ్ కోరారు. మంగళవారం పట్టణంలోని కొర్రాజుల గుట్టలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. తక్షణమే జిల్లా కలెక్టర్తో పాటు భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు చొరవ తీసుకొని కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని పూర్తిచేసేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కమ్యూనిటీ హాల్ నిర్మాణం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పొట్టి రవి, వంశీ, సందీప్, బర్ల రామకృష్ణ, కొంగ సాగర్, శాంతరాజు, యేసు, సామేలు, శ్యాము, నాని తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనం



జన సముద్రం న్యూస్, ఆగస్టు 27 (భద్రాచలం) విశ్వహిందూ పరిషత్ భద్రాచలంలో చేపట్టిన విజయాలను, చేయాల్సిన కార్యక్రమాలు గురించి మంగళవారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో చర్చించారు. కార్యక్రమానికి మందిర అర్చక పురోహిత్ రాష్ట్ర సహప్రముక్ వోరుగంటి. సురేష్ ఖమ్మం విభాగ సంఘటన కార్యదర్శి. గడిదేసి. వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి గంగాధరి సీత, విశేష సంపర్క విభాగ్ ప్రముఖ శ్రీనివాస్ రెడ్డి, విశేష సంపర్క జిల్లా ప్రముఖ ఎ.కె. నాయుడు, భద్రాచలం కార్యదర్శి నాగేశ్వర్రావు, భజరంగ్ దళ్ సంయోజ పులిపాటి గణేష్, సహా సమయోజక్ లక్ష్మినారాయణ, గో రక్షా ప్రముక్ అన్వేష్, సేవా ప్రముక్ సిద్ధార్థ, తులసీదాసు తదితరులు పాల్గొన్నారు.

# బురెడ్డిపల్లి గ్రామాన్ని పట్టించుకునే నాథుడే లేడా...





చౌడాపూర్ మండల ఆగస్టు 27( జనసముద్రం న్యూస్) ప్రభుత్వాలు మారిన గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు మాత్రం తిరడం లేదంటూ మండల పరిధిలోని బురెడ్డిపల్లి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ...త్రాగునీటి కోసం ప్రతిరోజు రైతుల పంట పొలాల్లో ఉన్న బోర్ల దగ్గరకు వెళ్లి త్రాగు నీరు తెచ్చుకోవాల్సి వస్తుందన్నారు.గ్రామంలో ఉన్న బోరు రిపేరుకు వచ్చి నెలలు గడుస్తున్న దానిని బాగు చేయించే నాథుడే కరువయ్యారన్నారు.త్రాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత కొన్ని నెలల నుంచి గ్రామంలో ఉన్న బోర్లు రిపేరుకు రావడం దానిని అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.కనీస అవసరాల కోసం నీటి సౌకర్యం కల్పించకుండా అధికారులు కూడా నిర్లక్ష్యం వాయిస్తూ త్రాగునీటికి,నిత్యవసరాలు తీర్చుకోవడానికి కూడా మిషన్ భగీరథ నీరు కూడా సరిగ్గా రాకపోవడంతో గ్రామంలో నీటి సమస్య కొట్టుమిట్టాడుతూనే ఉందన్నారు.ఎన్నోసార్లు అధికారులకు,నాయకులకు మొరపెట్టుకున్న త్రాగునీటి సమస్య మాత్రం తీర్చలేక పోతున్నారని గ్రామ ప్రజలు వాపోతున్నారు.

**గ్రామంలో ఎటుచూసిన చెత్త...**


గ్రామంలోని చెత్త ట్రాక్టర్ రాకపోవడంతో ఎటుచూసిన చెత్త,చెదారంతో పేరుకుపోయింది.దానికి తోడుగా గ్రామంలో గడ్డి,పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగాయి.ప్రస్తుతం వర్షం కాలం కాబట్టి వేపుగా పెరిగిన పిచ్చి మొక్కలో విష సర్పలు నివాసం ఉ ండడానికి అనుకూలంగా ఉండి అవి అప్పుడప్పుడు ఇండ్లల్లోకి ప్రవేశస్తున్నాయి.వాటితో చిన్న పిల్లలకు,గ్రామస్తులకు ఎంతో ప్రమాదం ఉ ందన్నారు.సంబంధిత అధికారులు,రాజకీయ పార్టీల నాయకులు ఇప్పటికైనా మా బాధను అర్థం చేసుకొని తాగునీటి సమస్యతో పాటు పలు సమస్యలను పరిష్కారించాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

# బిజెపి సభ్యత్వం నమోదుకు ముఖ్యఅతిథిగా వచ్చిన డాక్టర్ లక్ష్మణ్.



జన సముద్రం జిల్లా ప్రతినిధి: యాదగిరిగుట్ట పట్టణంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ గారి అధ్యక్షతన బిజెపి సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్రమం జరిగింది దీనికి ముఖ్య అతిథిగా రాజ్యసభ ఎంపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ పాల్గొన్నారు. ప్రసంగిస్తూ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు కలిగినటువంటి పార్టీ ఏదైనా ఉంటే అది బిజెపి మాత్రమే అదే ఉత్సాహంతో సభ్యత్వాలు భారీగా నమోదు చేయాలని కార్యకర్తలకు సూచించారు కాంగ్రెస్ బిఆర్ఎస్ యొక్క రహస్య మిత్రబృందం ఈరోజు కవితా బెయిల్ ద్వారా బయటపడింది సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవిత యొక్క కేసు వాదించింది మొత్తం కాంగ్రెస్కు చెందినటువంటి కపిల్ సిఫాల్ బృందం ఇకనైనా చౌకబారు ఆరోపణలు చేయడం కాంగ్రెస్కు తగదు మరియు దాంతోపాటు మిస్ యూనివర్స్ పోటీలో కూడా రిజర్వేషన్ పెట్టాలని రాహుల్ గాంధీ అనడం అనడం అనేది ఒక హాస్యాస్పదం కులగనన మీరు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎందుకు చేయడం లేదు మొదటగా చేసి చూపెట్టాలి ఎన్నో ఏళ్లుగా దేశాన్ని ఏలింది కాంగ్రెస్ పార్టీ మరి అప్పుడు ఎందుకు కులగలను చేయలేదు. సామాజిక న్యాయం కేవలం బిజెపిలో మాత్రమే ఉందని ఆయన పేర్కొన్నారు .
ఇట్టి కార్యక్రమం కి కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరు అశోక్ గౌడ్ ,ఎన్నం శివ ,చందా మహేందర్ ,బిజెపి పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ ,మండల అధ్యక్షులు గుంటుపల్లి సత్యం ,ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి ,జల్ల భానుచందర్ ,గజం సంతోష్ ,పట్టణ ఉపాధ్యక్షులు బంధారపు మల్లేష్ ,గౌడ్ బోడ రాధా ,బీజేవైఎం అధ్యక్షులు బుచ్చిబాబు ,ఓబీసీ మోర్చా అధ్యక్షులు మందోజు నరేష్ ,ఎస్సీ మోర్చా అధ్యక్షులు బూడిద నవీన్ ,దొమ్మాట ప్రభాకర్ ,పలుగుల సురేష్ , ఆకుల దేవేందర్ , దొమ్మాట నరేష్ ,మెరుగు వెంకటేష్ ,సుదగాని శివ, శివరాత్రి వంశీ ,సంద ప్రవీణ్ ,లక్ష్మయ్య ,గోపాల ప్రవీణ్ ,గాద వంశీ ,చింటూ ,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జన్నారం అగ్నిమాపక శాఖ అధికారిగా :- శ్రీనివాస్



జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ ఆగస్టు 27 మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని అగ్నిమాపక శాఖ అధికారిగా డి శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు ఇక్కడ పని చేసిన అధికారి వేరే మండలానికి బదిలీ అయ్యారు. కావున గోదావరిఖనిలో పనిచేసిన అధికారి జన్నారం మండలానికి బదిలీపై వచ్చారు. మంగళవారంఆయన జన్నారం మండలంలో అగ్నిమాపక శాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి సేవలు అందిస్తానని డి శ్రీనివాస్ వెల్లడించారు. డి శ్రీనివాస్ ని అగ్నిమాపక సిబ్బంది అభినందించారు.

# జిల్లా మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత విద్యా విధానం పై అవగాహన



జనసముద్రం న్యూస్ : ఆగస్టు 27 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ) పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని మల్లాపూర్ టి. ఎస్. డబ్ల్యు. ఆర్ బాలికల పాఠశాలలో పెద్దపల్లి జిల్లా మహిళా సాధికరిత కేంద్రం అవగాహన సదస్సును మంగళవారం రోజు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికరిత కేంద్రం, కో ఆర్డినేటర్ డి అరుణ, జెండర్ స్పెషలిస్ట్ జె.సుచరిత, సి ఎచ్.స్వప్న మాట్లాడుతూ పడపిల్లలు వ్యక్తి గత పరిశుభ్రత తో పాటు రుతు క్రమం లో పరిశుభ్రత పాటించాలని, మెన్స్ట్రువల్ క్లాత్ ప్యాడ్ ల వినియోగం ఉపయోగం గురించి చెప్తు... ఆడ పిల్లల కోసం ప్రత్యేక చట్టాలు, ఉన్నాయని వారికి ప్రత్యేకమైన హెల్ప్ లైన్ నంబర్ 1098 ఉందని, హెల్ప్ లైన్ నంబర్ల గురించి ప్రతి ఒక్క విద్యార్థికీ,ఆవగాహన ఉండలన్నారు ఆడ పిల్లలు చాల జాగ్రత గా ఉ ండలని గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి వివరించారు. పిల్లలందరికీ చదువు ఒక అయుధం వంటిదని, మంచిగా చదువు కుంటే మంచి ఉన్నత స్థాయిలో ఉంటారాని, వారి కోసం కేంద్ర రాష్ట్ర పథకాలు ఉన్నాయని, ఉన్నత విద్య, అవకాశాలు,స్కాలర్ షిప్ ల గురించి వివరించారు.సైబర్ క్రైం గురించి దాని హెల్ప్ లైన్ నంబర్ 1930 షీ టీం సేవలు, మితో సాక్షి వంటి సేవల గురించి వివరించారు.అనంతరం, ధర్మారం మండల సమైక్య మిటింగ్ కీ హాజరై, మహిళలకు,మెన్స్ట్రువల్ కప్ ఉపయోగలు, మహిళా చట్టాలు, సఖి కేంద్ర సేవలు,హెల్ప్ లైన్ నంబర్స్,భ్రూణ హత్యలు, లింగ వివక్షత, ప్రభుత్వ పథకాల గురించి ఆవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ : దేవసేన, లెక్చరర్లు పిల్లలు సి సి సత్య నారాయణ, సంతోష్ మహిళలు,పాల్గొన్నారు.

# వరదల కారణంగా దెబ్బతిన్న బీహార్ పాఠశాల విద్యార్థుల చదువులు

బీహార్లో రుతుపవనాల వల్ల కుండపోత వర్షాలు పడి వరదలు సంభవించాయి. ఈ వరదలు వరి పొలాలను నాశనం చేయడమే కాకుండా వరద ప్రభావిత జిల్లాల్లో పిల్లల చదువులకు కూడా తీవ్ర అంతరాయం కలిగించాయి. వందలాది మంది విద్యార్థులు, ముఖ్యంగా ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు.. పాఠశాల భవనాలను వరదలు ముంచెత్తడం, అలాగే ఆయా మార్గాలు రోజుల తరబడి నీట మునిగిపోవడంతో చదువును కొనసాగించలేకపోతున్నారు.

## యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ




యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.27) జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి మంగళవారం రోజున విచ్చేసిన గవర్నర్ జిష్ణు దేవ్ శర్మకు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఈ మేరకు పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలకగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.అనంతరం గవర్నర్ పుష్కరిణి ఘాట్ వద్ద పూజలు చేసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ ఈవో భాస్కరరావు స్వామివారి ప్రతిమను అందజేశారు.



## కార్పొరేటర్ పోచయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ ర్యాకల



యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.27) జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేటర్ కొడె పోచయ్య జన్మదిన సందర్భంగా వారి నివాసానికి వెళ్లి పూలమాలవేసి శాలువాతో సత్కరించి మెమొంటో అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## షీ టీమ్స్. టి సేఫ్ యాప్ పై అవగాహన సదస్సు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఆగస్టు 27 మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాలమేరకు అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో మహబూబాబాద్ షీ టీం ఎస్ఐ సునంద మహబూబాబాద్ పట్టణంలో ఎస్సీ హాస్టల్ నందు 70 మంది బాలికలకు షీ టీమ్స్, మహిళల భద్రత మరియు,రక్షణ మరియు టి సేఫ్ యాప్ ను ప్రయాణికులు ఆటోలలో ప్రయాణిస్తున్నప్పుడు ఉపయోగించుకోవాలని తెలిపినారు. ప్రతి మహిళ సెల్ లో టి సేఫ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఉండాలని తెలిపినారు. ఈ కార్యక్రమం నందు షీ టీమ్స్ ఏఎస్ఐ ఆనందం, మహిళ కానిస్టేబుల్ అరుణ, పార్వతి.భరోసా సెంటర్ నుండి సాహితీ ఏ ఎస్ టి యు నుండీ సుప్రజ. హాస్టల్ వార్డెన్,సుజాత మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించిన మున్నూరు కాపు సంఘం నాయకులు :- జన్నారం



జనరల్ రిపోర్టర్ జన సముద్రం న్యూస్ ఆగస్టు 27 మంచిర్యాల జిల్లా జన్నారం మండలానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధుల సేవలు ప్రశంసనీయమని మున్నూరు కాపు సంఘం జన్నారం మండల అధ్యక్షులు కాసెట్టి లక్ష్మణ్ అన్నారు. పదవి కాలం ముగిసిన జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులను మంగళవారం జన్నారం పట్టణ శివారులోని ఆర్ ఆర్ ఎస్ ఫంక్షన్ హాల్ లో శాలువాలు కప్పి సన్మానించారు. జన్నారం మండల అభివృద్ధికి మాజీ ప్రజాప్రతినిధులు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బాలికల గురుకులాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



చొప్పదండి(జనసముద్రం న్యూస్): పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల కళాశాల గురుకులాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ మేరకు మంగళవారం గురుకులాన్ని ఆకస్మికంగా సందర్శించి వసతులను పరిశీలించారు వసతిగృహం అద్దభవనం కావడంతో పరిస్థితులను ప్రిన్సిపల్ స్వాతిని అడిగి తెలుసుకున్నారు పిల్లలకు కల్పిస్తున్న వసతులను తెలుసుకున్నారు అనంతరం విద్యార్థుల కోసం వండిన వంటలను స్వయంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు పాఠశాలకు డ్రైనేజీ సమస్య ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి డ్రైనేజీ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు విద్యార్థులందరూ ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలని సూచించారు శానిటేషన్ ప్రత్యేకంగా పరిశీలించారు పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండడంతో సంతృప్తిని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ల దేశాయి మండల తాసిల్దార్ నవీన్ కుమార్ ఎంపీడీవో వేణుగోపాలరావు గురుకుల పాఠశాల (బాలికలు) ప్రిన్సిపాల్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి ఖిల్లాను సందర్శించిన వడ్కాపూర్ స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు



చొప్పదండి(జనసముద్రం న్యూస్): విహారయాత్రలో భాగంగా చారిత్రక కట్టడమైన 'రామగిరి ఖిల్లాను' సందర్శన జెడ్పీయెచ్ఎస్ వడ్కాపూర్ స్కూల్ విద్యర్థులు, ఉపాధ్యాయులు, విహారయాత్రకి తీసుకువెళ్లడం జరిగింది. ఎన్నో చారిత్రక విషయాలను విద్యార్థులకు తెలియచేశారు. ఈ విహారయాత్రలో ప్రధానోపాధ్యాయులు డీ.రమేష్, ఉపాధ్యాయులు, ఎమ్.అశోక్, సంతోష్ కుమార్, ఎండీ. రహీమ్, ఎండీ.లక్ష్మిపతి, ఏ.మహేందర్, కె.ప్రణయ్ మరియు విద్యార్థులు ఉన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు సంబరాలు



వెల్దండ,ఆగస్టు,28(జనసముద్రం న్యూస్) తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కూతురు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత,లిక్కర్ స్కాం కుట్ర కోణంతో పెట్టిన కేసులో దాదాపు 166,రోజులపాటు తీహార్ జైల్లో గడిపి ఎటువంటి ఆధారాలు లేకుండా రాజకీయ కుట్రతో పెట్టిన కేసులో ఈరోజు సుప్రీంకోర్టు కవితను నిర్దోషి అని బెయిల్ ఇచ్చిన సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు సిద్ధగోని రమేష్ బాణాసంచాలను కాల్చి, మిఠాయిలను తినిపిస్తూ సంబరాలను జరుపుకున్నారు,ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, పరమేష్ పాల్గొన్నారు.

## చెరువుశిఖం భూములను కబ్జాదారుల నుండి కాపాడాలిలి



చొప్పదండి(జనసముద్రం న్యూస్): కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణ కేంద్రంలో బ్రాహ్మణకుంట కుంట (చెరువు) శిఖం భూమిని కబ్జా నుండి కాపాడాలని, బ్రాహ్మణకుంట చెరువుశిఖం భూమికి హద్దులు నిర్ణయించాలని, ఇరిగేషన్ శాఖ నుంచి ఎన్వోసీ ఇవ్వకూడదని, శిఖం భూమిలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను కూల్చివేయాలని కోరుతూ ఈరోజు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధాకర్ అన్న గారికి, డిప్యూటీ ఇంజనీర్ రూపా లాల్ నాయక్ కి ఫిర్యాదు చేయడం జరిగింది.

## ప్రభుత్వ కళాశాల నిర్మాణ పనులు వేగవంతం చెయ్యాలి.

**- ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు.**



జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట:ఆగష్టు 27:ప్రభుత్వ కళాశాల నిర్మాణ పనులు వేగవంతం చెయ్యాలని,పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కాంట్రాక్టర్ ను ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు ఆదేశించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి ని ఆకస్మిక తనిఖీ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ..... ప్రభుత్వ కళాశాల నిర్మాణంలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మించాలని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. అదేవిధంగా నూతన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరలో ప్రజల కు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రజలందరూ వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్, డిసిసి ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి ఆరిఫ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నో సస్పెన్షన్స్.. ఓన్లీ డిస్మిస్..




కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (ఆగస్ట్:27) పోలీస్ సిబ్బందికి సీపీ స్ట్రాంగ్ వార్నింగ్ పోలీసులు అవినీతికి పాల్పడినా, మామూళ్లు తీసుకుని అక్రమాలను ప్రోత్సహిస్తే ఇక డిపార్ట్మెంట్ నుంచే తొలగిస్తామని హైదరాబాద్ సీపీ కొత్త కోట శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు. బండ్లగూడ ప్రాంతంలో పాన్ షాప్ యజమాని దగ్గర డబ్బులు తీసుకోవడం,

మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో స్పా సెంటర్ల దగ్గర డబ్బులు తీసుకున్న అంశాన్ని అడిగినప్పుడు సీపీ ఇక సస్పెన్షన్లు ఉండవని, ఇక డిపార్ట్మెంట్ రిమోవల్లు ఉంటాయని తెలిపారు. సస్పెన్షన్లతో సిబ్బందిలో మార్పు రావడం లేదన్నారు. అందుకే

ఈ విధంగా కఠినంగా వ్యవహరించేందుకు నిర్ణయించుకున్నట్లు సీపీ చెప్పారు. మధురానగర్ పీఎస్లో చాలా వివాదాస్పద అంశాలు వెలుగు చూస్తున్నాయని, వాటిని పూర్తిగా విశ్లేషిస్తామని కొత్త కోట శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## తక్కెళ్ళపల్లి రవీందర్ రావు నోరు అదుపులో పెట్టుకోనీ మాట్లాడు ఎంపీ బలరామ్ నాయక్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఆగస్టు 27 జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆధ్వర్యంలో గత రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వాక్యాలు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు పై పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జటోత్ రామచంద్రనాయక్ మహబూబాబాద్ శాసనసభ్యులు డా,, భూక్యా మురళి నాయక్ పాల్గొని మాట్లాడుతూ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు అనే వ్యక్తి మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచేసే కార్యక్రమాలు చూసి మతి దొబ్బింది అతనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన వాక్యాలు వెంటనే బేషరతుగా ప్రజలందరి ముందు క్షమాపణ చెప్పలి లేకుంటే ప్రజలే తిరగబడి నీకు గట్టి బుద్ధి చెప్తారు అని మాట్లాడం జరిగింది. మా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ ప్రజల పక్షాన ప్రజల అభివృద్ధి కోసం పాటుపడే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం, దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప నేత మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ అటువంటి వ్యక్తి విగ్రహం సెక్రటరీ ముందు పెడుతుంటే బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక దురు బుద్ధితో మాట్లాడుతున్నారు వారి మాటలు ఇక సాగవు టిఆర్ఎస్ నాయకులు చేసిన అవినీతి అంతా బట్టబయలు పెడతామని మాట్లాడడం జరిగింది. సుమారుగా 300 మందితో జరిగిన యొక్క ఈ ప్రెస్మీట్లో మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య, వార్డు కౌన్సిలర్స్, పోతు రాజు, విజయలక్ష్మి, నాగమణి శ్రీను, మహబూబాబాద్ మండల ప్రెసిడెంట్ విట్టకంటి రామిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి, గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, డోర్నకల్ మండలం బాత్ కాంగ్రెస్ గుణగంటి కమలాకర్ నేల్లికూదురు మండలం కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గొల్లపల్లి ప్రభాకర్, టిపిసిసి అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్,ది పీసీసీ స్టేట్ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ వెంకట్ నా డిపిసిసి ఓబీసీ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రాందాసు డిసిసి అధికార ప్రతినిధి ఆరేంద్ర వెంకటేశ్వర్లు జిల్లా ప్రధాన కార్యదర్శులు, నేరుటి సురేష, డిసిసి ఉపాధ్యక్షులు నేరుటి లక్ష్మీనారాయణ, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఖాలిల్జి కేకేసి జిల్లా అధ్యక్షులు సల్పధి దిలీప్ కుమార్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బోడ రవి ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు రామిశెట్టి వీరేందర్, టౌన్ ప్రధాన కార్యదర్శి బొల్లు రాజు, ఎస్టి సెల్ మాజీ అధ్యక్షులు ప్రసాద్ నాయక్, ఏ బ్లాక్ అధ్యక్షురాలు విజయలక్ష్మ, నాయకులు, ఆవుల సతీష్, వర ప్రసాద్, సింగం మనోహర్, రావిషెట్టి శేఖర్, గాంధీ వీరనా,వెంకన్న, అజయ్ యాకూబ్,తోట వెంకన్న, తాదితరులు పాల్గోన్నారు

## ఘనంగా సుంకులమ్మ బోనలు



జనసముద్రం చిన్నంబావి /ఆగస్టు 27 చిన్నంబావి మండల పరిధి లోని గడ్డ బస్వాపూర్ గ్రామంలో గ్రామ ప్రజలు సుంకులమ్మ, బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. బంధువులు, స్నేహితులు మధ్య ఉత్సాహం గా జరుపుకున్నారు. గ్రామస్తులు బోనాలతో మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో ప్రజలు సుంకులమ్మకు బోనంతో పాటు కోళ్లతో, మొక్కులు తీర్చుకొని గ్రామ దేవత సుంకులమ్మ, తల్లి కి నైవేద్యం సమర్పించారు. సుంకులమ్మ తల్లీ గ్రామ ప్రజల పై చల్లని దీవెనలు అందించాలని కోరుకున్నారు. గ్రామంలో ప్రతి సంవత్సరం బంధుమిత్రులను, ఆడపడుచులను పిలిచి సుంకులమ్మ పండగను ఘనంగా నిర్వహించి మొక్కులు తీర్చుకొని సుంకులమ్మను పూజించడం అనావయతీ గా వస్తున్న ఆచారం. సుంకులమ్మను బోనం తో పూజించడం, నైవేద్యం సమర్పించి, డప్పు వాయిద్యాలతో బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్ళి కొత్త కోరికలతో సుంకులమ్మ, తల్లి నీ వేడుకున్నారు. గ్రామ యువతీ, యువకులు, ఆడపడుచులు, పిల్లలు, మహిళలు బోనాలతో ఆగరంగా వైభవంగా ఆట పాటల తో బయలుదేరి సుంకులమ్మ, కు బోనాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ మాజీ సర్పంచ్ మండడి సత్యరాణి, గ్రామ రైతు కమిటీ సభ్యులు బాలరాజు, వెంకటయ్య, బుడ్డన్న, బాలస్వామి,గ్రామ యువకులు రాజేష్, కరుణాకర్, అంజి, వెంకటేష్, కుష, మహేష్, ఆర్.వెంకటేష్, లవ, శరత్, అరవింద్, తదితరులు, పాల్గొన్నారు.

## పేద వృద్ధుడి వైద్య ఖర్చుల కోసం ఎన్ఓసి కింద 1లక్ష,65 వేల రూపాయలను మంజూరు చేపించిన ఎమ్మెల్యే మురళి నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్ట్ 27 మహబూబాబాద్ ఇనుగుర్తి మండలం లో ఇనుగుర్తి మండల కేంద్రంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన బైరి వెంకటేశ్వర్లు కొంతకాలంగా తోంటి నొప్పితో బాధపడుతున్న విషయం అక్కడ ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరి అశోక్ పార్టీ అధ్యక్షులు సతీష్ చారి మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ దృష్టికి తీసుకురావడం జరిగింది వెంటనే స్పందించినటువంటి ఎమ్మెల్యే తక్షణమే ఎన్ఓసి కింద ఒక ఆ నిరుపేద వృద్ధుడి 1 లక్ష 65 వేల రూపాయలను మంజూరు చేపించి వారికి వెంటనే ఆపరేషన్ చేపించారు వారి యొక్క స్వగృహానికి వెళ్లి వారి యొక్క ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు వారికి ఎప్పుడూ అధైర్య పడద్దని వారికి ఎల్లప్పుడూ అండ ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ సభ్యులు %ద% కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైరి అశోక్ గౌడ్, ఇనుగుర్తి మాజీ ఎంపిటిసి తంబెడపెల్లి కుమార్ నాగారం గ్రామ అధ్యక్షులు సతీష్ , గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## అనారోగ్యంతో ఉన్న పేద ఆర్యవైశ్యునికి ఐ వి ఎఫ్ ఆర్థిక సాయం



కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (ఆగస్ట్:27) లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ జగద్గిరిగుట్ట చంద్రగిరి నగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సలు నిర్వహించుకుంటున్న సిద్దిపేట జిల్లా దుబ్బాక కు చెందిన కూకట్ పల్లి నిజాంపేట్ నివాసి పేద ఆర్యవైశ్య కుటుంబీకుడు శర్విరాల శ్రీనివాస్ కు ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త అదేశాలమేరకు ఐ వి ఎఫ్ తెలంగాణ యువజన విభాగం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేస్తూ చేయూతనిచ్చారు. మంగళవారం సంస్థ సభ్యులు ఆసుపత్రికి వెళ్లి శ్రీనివాసును పరామర్శించి సుమారు రూ.33,500/- నగదును అందజేస్తూ ధైర్యంగా ఉండాలంటూ సూచించారు. ఎలాంటి అవసరం ఉన్న చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు కట్టా రవికుమార్ మాట్లాడుతూ నిరుపేద అయిన శ్రీనివాస్ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తుండగా గత కరోనాలో అతని భార్య లక్ష్మి మృతి చెందగా ఇద్దరు కుమార్తెలతో జీవిస్తున్న శ్రీనివాస్ కు లివర్ సంబంధించిన వ్యాధి సోకిందని, విషయం తెలుసుకున్న శ్రీనివాస్ తండ్రి మనోవేదనాతో ఇటీవల మృతి చెందడం మరింత బాధాకరం అన్నారు. నిరుపేద అయిన శ్రీనివాస్ కు ఐ వి ఎఫ్ తోడ్పాటు అందించామన్నారు. కార్యక్రమంలో ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ సెక్రటరీ మార్తా వీరేందర్ గుప్తా, ఐ వి ఎఫ్ జగద్గిరిగుట్ట యూత్ ప్రెసిడెంట్ కాపర్తి నాగరాజు గుప్తా, బీజ్జల ఉపేందర్ గుప్తా, ఎల్లకొండ జయకుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## జైలు గార్డెన్లో రిలాక్స్ అవుతున్న ఫోటో బయటపడటంతో నటుడు దర్శన్ని బళ్లారి కారాగారానికి తరలింపు

అభిమాని హత్య కేసులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న నటుడు దర్శన్ తుగుదీపను అధికారులు బళ్లారి జైలుకు తరలించారు. కర్ణాటకలోని పరప్పన అగ్రహార సెంట్రల్ జైలులోని గార్డెన్లో సిగరెట్ కాలుస్తూ విశ్రాంతి తీసుకుంటున్న ఫోటో వైరల్ కావడంతో ఈ చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై విచారణ చేసి ఏడుగురు అధికారులను సస్పెండ్ చేశారు. దర్శన్కు జైలులో రాచమర్యాదలు చేస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఈ ఫోటో తీవ్ర వివాదం రేపింది.

# స్కిల్ కేరాఫ్ ఏపీ

సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఈ ఫైలుపైనే ఆయన ఐదో సంతకం పెట్టారు. స్కిల్ వర్సిటీ ఏర్పాటు అంశాన్ని ఇటీవల కడప జిల్లా మైసూరావారిపల్లిలో నిర్వహించిన గ్రామసభలో ఓ మహిళ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో వర్సిటీ అవసరం, రాష్ట్రంలోని పరిస్థితులపై అధికారులతో ఆయన చర్చించినట్లు సమాచారం. సమగ్ర అధ్యయనం అనంతరం సీఎం దృష్టికి తీసుకెళ్లే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై కేబినెట్‌లో చర్చించి వర్సిటీ ఏర్పాటుకు అడుగులు వేస్తే రాష్ట్రం నైపుణ్యాభివృద్ధి శిక్షణకు హబ్‌గా మారుతుందని భావిస్తున్నారు. ఇంటింటా స్కిల్ సెన్సెస్ యువతలోని నైపుణ్యాలను గుర్తించి వారికి ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే లక్ష్యంతో దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో నైపుణ్య గణనకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలోని 15 నుంచి 59ఏళ్ల వయసున్న దాదాపు 3.5 కోట్ల మంది నైపుణ్యాలు, వారి ఆసక్తుల సమాచారం సేకరిస్తారు. ఆ తర్వాత వారి నైపుణ్యాలను పెంచడంపై దృష్టి సారిస్తారు. యువత మాత్రమే కాకుండా గృహిణులు, రైతులు, వడ్రంగి, కుమ్మరి తదితర వృత్తుల్లోని వారినీ పరిగణనలోకి తీసుకుంటారు. దేశంలోనే మోడల్ వర్సిటీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తారు. యువతకు అవసరమైన రంగాల్లో శిక్షణను అందిస్తారు. ఈ కేంద్రాలన్నీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేయనున్న స్కిల్ వర్సిటీకి అనుబంధంగా ఉంటాయి. వీటిల్లో శిక్షణ పొందిన యువతకు ఈ వర్సిటీ ద్వారా సర్టిఫికెట్లు అందిస్తారు. అది ఉన్నవారికి ఉద్యోగాల ఎంపికలో ప్రాధాన్యం ఇస్తారు. దేశంలోనే మోడల్‌గా ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నారు. నైపుణ్య శిక్షణ కోసం కేంద్రం ఇప్పటికే అన్ని రాష్ట్రాలకు భారీగా నిధులు విడుదల చేస్తోంది. విద్యాసంస్థలకు, శిక్షణ సంస్థలకు విడివిడిగా నిధులు ఇవ్వడం వల్ల ఏదో మొక్కుబడిగా ఈ శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. దీంతో ఈ కార్యక్రమం నైపుణ్య వర్సిటీ నేతృత్వంలో చేపడితే మరింత ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నారు. దీంతో పాటు ఈ వర్సిటీకి యూజీసీ గ్రాంట్లు సమకూర్చుకునే అవకాశం ఉంటుంది. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో పరిశ్రమలు వచ్చిన దాఖలాల్లేవు. ఉద్యోగాల కొరత కారణంగా యువత పొరుగు రాష్ట్రాలకు వలస పోవాల్సి వచ్చింది. పైగా స్థానికులకు 70 శాతం ఉద్యోగాలంటూ జగన్ సర్కారు తెచ్చిన చట్టం అమలు కానేలేదు. పైగా దీని దెబ్బకు కొత్తగా పరిశ్రమలు వచ్చేందుకు అవకాశం లేకుండా పోయింది. రాష్ట్రంలో ఉన్న పరిశ్రమల్లో నిపుణులైన సిబ్బంది లేకపోవడంతో ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. యువతలో తగిన నైపుణ్యాలు లేకపోవడంతో ఉద్యోగాలకు ఎంపిక కావడం లేదు. ఈ పరిశ్రమలకు స్కిల్ వర్సిటీ మానవ వనరుల కేంద్రంగా మారే అవకాశం ఉంది. ఈ వర్సిటీ ద్వారా టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ పూర్తి చేసినవారికి వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణ అందిస్తారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ తీసుకునే వారికి ఉద్యోగం వచ్చేలా చర్యలు తీసుకుంటారు. ప్రభుత్వ సర్వీసుల్లోకి వచ్చేవారికి సైతం నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చి ఉద్యోగాల్లోకి తీసుకునేలా నిబంధనలు రూపొందిస్తారు. దీంతో పాటు ఐటీఐ, పాలిటెక్నిక్ తదితర వృత్తి కోర్సులను కూడా చేర్చి సంపూర్ణ నైపుణ్యాభివృద్ధి వర్సిటీగా తీర్చిదిద్దాలని యోచిస్తున్నారు. రాష్ట్రంలో ఏ పరిశ్రమలో ఉద్యోగం చేయాలన్నా, ప్రభుత్వ సర్వీసులో పని చేయాలన్నా ఈ వర్సిటీ నుంచి సర్టిఫికెట్ ఉన్నవారికి ప్రాధాన్యం ఇస్తారు. స్కిల్ వర్సిటీకి కేంద్ర సాయంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ నిధులను కూడా వినియోగిస్తారు. పరిశ్రమల నుంచి వసూలు చేసే సెస్ నుంచీ నిధులు సమకూర్చుకునే అవకాశం ఉంది. శిక్షణ ఉచితమే అయినా నామమాత్రపు పీజు వసూలు చేయడం ద్వారా వర్సిటీని ఆర్థికంగా పరిపుష్ఠం చేసే యోచన కూడా ఉంది.

# దేవాదాయశాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష..

ఆధ్యాత్మిక, పర్యాటక ప్రమోషన్స్ కోసం దేవాదాయ, పర్యాటకశాఖ, అటవీ శాఖ మంత్రులతో ప్రత్యేక కమిటీ వేయాలని సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. దేవాదాయ శాఖకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ దేవాలయంలో అపచారానికి చోటు ఉండకూడదని, ఆధ్యాత్మిక వెల్లివిరసాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.దేవాలయం ట్రస్ట్ బోర్డులో అదనంగా మరో ఇద్దరికి అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. భక్తుల మనోభావాలకు, అగమ శాస్త్ర నిబంధనలకు అత్యంత ప్రధానం ఇవ్వాలని సీఎం చంద్రబాబు నాయుడు అభిప్రాయం వ్యక్తం చేశారు. దేవాలయాల్లోని అర్చకులకు ఇకపై రూ.15 వేల రూపాయలు ఇవ్వాలని, ధూప దీప నైవేద్యాలకు ఇస్తున్న రూ. 5 వేల ను రూ. 10 వేలకు ల పెంచాలని సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. నిరుద్యోగ వేద విద్యార్థులకు నెలకు రూ 3,000 రూపాయలు భృతి ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకున్నారు. నాయి బ్రాహ్మణులకు కనీస వేతనం రూ 25,000 ఉండేలా చర్యలు తీసుకోవాలి సీఎం చంద్రబాబు అన్నారు. సీజీఎఫ్ కింద శ్రీవాణి ట్రస్టు నిధులతో జరిగే పనుల్లో ఇంకా ప్రారంభం కానీ పనులు వెంటనే నిలిపివేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దేవాదాయ శాఖ ఆస్తుల పరిరక్షణ కోసం ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని, ప్రసాదంలో నాణ్యత ఉండాలని, దేవాలయాల పరిసర ప్రాంతాల్లో ప్రశాంత వాతావరణం కనిపించేలా చర్యలు చేపట్టాలని, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం చంద్రబాబు నాయుడు సబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సింహాచలం పంచగ్రామాల సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దేవాలయాలలో పనిచేస్తున్న అర్చకులకు ఇకముందు రూ 15, 000 ఇవ్వాలని సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడంతో అర్చకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# మాకూ టైం వస్తది వడ్డీతో సహా చెల్లిస్తాం!

సోదరుడు కేటీఆర్‌ను ఆమె ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. కేటీఆర్ తన చెల్లి నుదుటిపై ముద్దు పెట్టారు. అనంతరం ఆమె తన భర్త అనిల్, కుమారుడు ఆర్యను కౌగిలించుకున్నారు. ఆ తర్వాత పార్టీ నేతలందరికీ అభివాదం చేశారు. జై తెలంగాణ, జైజై తెలంగాణ.. అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తన కుటుంబ సభ్యుల గురించి ప్రస్తావిస్తున్న క్రమంలో ఆమె కన్నీరు పెట్టుకున్నారు. “అందరికీ నమస్కారం. ఐదున్నర నెలల తర్వాత అందరినీ కలవడం సంతోషం. 18 ఏళ్లు రాజకీయాల్లో ఉన్నా. ఎన్నో ఎత్తు పల్లాలు చూశా. కానీ, వ్యక్తిగతంగా నా కుటుంబాన్ని, పిల్లలను వదిలి ఐదున్నర నెలలు ఉండడం ఇదే తొలిసారి. ఇలాంటి ఇబ్బందులు పెట్టిన వారందరికీ తప్పకుండా వడ్డీతో కలిపి చెల్లిస్తాం. మాకూ టైం వస్తది. కష్టకాలంలో మా కుటుంబానికి అండగా ఉన్న అందరికీ పాదాభివందనాలు. నేను తెలంగాణ బిడ్డను. కేసీఆర్ బిడ్డను. తప్పుచేసే ప్రసక్తే లేదు. నేను మొండిదాన్ని. చట్టబద్ధంగా నా పోరాటం కొనసాగిస్తా.” అని కవిత చెప్పారు. కవిత జైలు నుంచి నేరుగా వసంత్ విహార్‌లోని బీఆర్ఎస్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ మహిళా కార్యకర్తలు ఆమెకు దిష్టి తీసి స్వాగతం పలికారు. బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. కవిత కుటుంబ సభ్యులతో కలిసి రాత్రికి బీఆర్ఎస్ కార్యాలయంలోనే బస చేయనున్నట్లు ముఖ్య నేత ఒకరు తెలిపారు. బుధవారం రౌస్ అవెన్యూ కోర్టులో కవితతోపాటు మరో నలుగురిపై సీబీఐ దాఖలు చేసిన అనుబంధ చార్జిషీట్‌పై విచారణ జరగనుంది. దానికి ఆమె వర్చువల్‌గా హాజరవుతారు. మధ్యాహ్నం కవిత, కుటుంబ సభ్యులు, పార్టీ నేతలు హైదరాబాద్‌కు బయల్దేరతారు. కవితకు సుప్రీంకోర్టు సీబీఐ కేసులో రూ.10 లక్షలు, ఈడీ కేసులో రూ.10 లక్షల చొప్పున పూచీకత్తుతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ మొత్తాలను కవిత భర్త అనిల్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర చెల్లించారు. రౌస్ అవెన్యూ కోర్టులో పూచీకత్తు సొమ్మును జమ చేశారు. అనంతరం కోర్టు 4.20 గంటలకు కవిత రిలీజ్ వారెంట్ జారీచేసింది. ఆ కాపీని అనిల్, వద్దిరాజులు తిహాడ్ జైలు సిబ్బందికి అందజేశారు.

# మహిళా కస్టమర్‌కు కన్నుకొట్టిన డోర్‌డెలివరీ బాయ్.. దోషిగా తేల్చిన కోర్టు..!

కిరాణా సరుకులు ఆర్డర్ చేసిన ఓ మహిళకు ఆ సరుకులు డోర్ డెలివరీ ఇవ్వడం కోసం వచ్చిన యువకుడు ఆమెపట్ల అసభ్యంగా ప్రవర్తించిన కేసులో ముంబై కోర్టు తీర్పు వెలువరించింది. యువకుడి ప్రవర్తనను తప్పుపడుతూ అతడిని దోషిగా తేల్చింది. సదరు వ్యక్తి ఆ మహిళను అసభ్యంగా తాకడమే కాకుండా ఆమెకు కన్నుకొట్టినందున.. ఈ కేసు విచారించిన కోర్టు అతడిని దోషిగా నిర్ధారించింది. ృ వాస్తవానికి ఆ వ్యక్తికి యావజ్జీవ శిక్ష విధించాలని కోర్టు భావించింది. కానీ అతడికి ఎలాంటి నేర చరిత్ర లేకపోవడం, చిన్న వయసు కావడంతో ప్రొబేషన్ బెనిఫిట్ ఇవ్వాలని ముంబై కోర్టు మేజిస్ట్రేట్ ఆర్తి కులకర్ణి నిర్ణయించారు. అయితే బాధిత మహిళ అనుభవించిన మానసిక వేదనను విస్మరించలేమని, అదే సమయంలో నిందితుడికి శిక్ష విధించడం వల్ల అతని భవిష్యత్తుపై ప్రభావం పడుతుందని విచారణ సందర్భంగా కోర్టు వ్యాఖ్యానించింది. అయితే ఐపీసీలోని సెక్షన్ 354 కింద నిందితుడు మహ్మద్ కైఫ్ ఫకీర్‌ను దోషిగా నిర్ధారించింది. రూ.15,000 జరిమానా కట్టించుకుని ఫకీర్‌ని విడుదల చేయాలని సూచించింది. అయితే పిలిచినప్పుడల్లా ఫకీర్ ప్రొబేషన్ ఆఫీసర్ ముందు హాజరుకావాలని ఆదేశించింది. వివరాల్లోకి వెళ్తే.. 2022 ఏప్రిల్‌లో దక్షిణ ముంబైలోని బైకుల్లా పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ కన్నుకొట్టిన ఘటన చోటుచేసుకుంది. స్థానిక మహిళ కిరాణా సామాగ్రిని ఆర్డర్ చేయగా.. ఆ కిరాణా దుకాణంలో పనిచేసే వ్యక్తి వాటిని డెలివరీ చేయడానికి మహిళ ఇంటికి వెళ్లాడు. ఆర్డర్ డెలివరీ ఇచ్చేటప్పుడు ఫకీర్ ఆమె చేతిని



అభ్యంతరకరంగా తాకుతూ కన్నుకొట్టాడు. ఆ తర్వాత ఆమెను ఒక గ్లాస్ మంచి నీళ్లు అడిగాడు. ఆమె నీళ్ల గ్లాసు అందిస్తున్నప్పుడు మరోసారి ఆమె చేతులను తాకడంతోపాటు కన్నుకొట్టాడు. మహిళ ఆగ్రహం వ్యక్తం చేయడంతో అతను అక్కడ నుంచి పారిపోయాడు. ఈ విషయాన్ని బాధితురాలు తన భర్తకు చెప్పడంతో కేసు కోర్టు దాకా వెళ్లింది. అయితే కోర్టులో విచారణ సందర్భంగా సదరు వ్యక్తి మాట్లాడుతూ.. తాను పొరపాటున మహిళ చేతిని తాకానని, ఆమెను కించపరిచే ఉద్దేశం తనకు లేదని చెప్పాడు. కానీ సాక్ష్యాధారాలు, మహిళ వాంగ్మూలం నిందితుడి జోక్యాన్ని రుజువు చేసేంత బలంగా ఉన్నాయని అభిప్రాయపడ్డ కోర్టు అతడిని దోషిగా తేల్చి నామమాత్రపు శిక్ష వేసింది.

# మమతా బెనర్జీకి లైడిటెక్టర్ పరీక్ష చేయాలి.. బెంగాల్ సీఎంపై బీజేపీ ఫైర్

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై ప్రతిపక్ష బీజేపీ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. వైద్యురాలిపై హత్యాచారానికి పాల్పడిన వారికి సీఎం రక్షణ కల్పిస్తున్నారని ఆరోపించింది. కేసులో నిజాలు బయటకు రావాలంటే ఆమెకు లైడిటెక్టర్ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేసింది. హత్యాచార ఘటనకు వ్యతిరేకంగా మంగళవారం నిరసనలు చేపట్టిన విద్యార్థులను అడ్డుకోవడానికి ప్రభుత్వం భారీగా పోలీసు బలగాలను మోహరించడాన్ని బీజేపీ తీవ్రంగా ఖండించింది. మమతాబెనర్జి విద్యార్థుల పట్ల నియంతలా వ్యవహరిస్తున్నారని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కేసులో న్యాయమైన విచారణ జరగాలంటే ఆమె వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయాలని, వైద్యురాలిపై హత్యాచారం జరిగితే దానిని పోలీసులు ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నించారని మండిపడ్డారు. నిజం తెలుసుకోవడానికి పోలీస్ కమిషనర్ వినీత్ గోయెల్‌కు కూడా లై డిటెక్టర్ టెస్ట్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.విద్యార్థులపై పోలీసులు చేస్తున్న దాడులను ఆపాలని, లేదంటే రాష్ట్రం మొత్తం స్తంభించిపోయేలా చేస్తామని ప్రతిపక్ష నాయకుడు సువేందు అధికారి హెచ్చరించారు. ఈ కేసులో నిందితుడికి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ‘పశ్చిమబంగా ఛాత్ర సమాజ్’ పేరుతో బీజేపీ నిరసన చేపట్టింది. ‘నబన్నా అభియాన్’ పేరుతో హావ్‌డా నుంచి విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ముఖ్యమంత్రి మమతాబెనర్జీ రాజీనామా చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. అయితే వీరిని పోలీసులు అడ్డుకోవడంతో హావ్‌డాలోని సంతర్‌గాచి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆందోళనకారులు పోలీసులపైకి రాళ్లు రువ్వారు. పోలీసులు వారిపై బాష్పవాయువు గోళాలు ప్రయోగించారు. లాఠీఛార్జ్ చేసి గాల్లోకి కాల్పులు జరిపారు. ప్రస్తుతం అక్కడ ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి.

# జగన్ విదేశీ పర్యటనకు గ్రీన్ సిగ్నల్..

అక్రమాస్తుల కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి సీబీఐ కోర్టులో ఊరట దక్కింది. జగన్ విదేశీ పర్యటనకు సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చింది. విదేశాలకు వెళ్లేందుకు కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. మంగళవారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తన కుమార్తె పుట్టిన రోజు కోసం సెప్టెంబర్ 3 నుంచి 25 వరకు యూకె వెళ్లేందుకు జగన్ కోర్టు అనుమతి కోరారు. యూకే వెళ్లే ముందు పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలు, మొబైల్ నంబరు, మెయిల్ వివరాలు కోర్టుకు, సీబీఐకి ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. అంతేకాక జగన్ కు కొత్త కాల పరిమితితో పాస్ పోర్టు జారీ చేయాలని కూడా కోర్టు ఆదేశించింది.

# బిడ్డా.. ఎట్లున్నవ్?

‘బిడ్డా... ఎట్లున్నవ్ ? పాణం మంచిగున్నదా?’ ఢిల్లీ మద్యం కేసులో బెయిల్‌పై విడుదలైన తన కుమార్తె కవితను మాజీ సీఎం కేసీఆర్ అడిగిన ప్రశ్నలివి. మంగళవారం రాత్రి తిహాడ్ జైలు నుంచి విడుదలై బయటికొచ్చిన కవిత కారులో ఎక్కి కూర్చోగానే తన తండ్రి కేసీఆర్‌కు ఫోన్ చేసి మాట్లాడినట్టు తెలిసింది. నాన్నా.. అని పిలుస్తూ భావోద్వేగానికి గురయ్యారు. కాసేపటి దాకా ఆమె నోటి వెంట మాటలు రాలేదు. తండ్రి గొంతు వినగానే ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా కుమార్తెను ఓదార్చిన కేసీఆర్.. బిడ్డా... ఎట్లున్నవ్? పాణం మంచిగున్నదా? అని అడిగారని విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. అంతేకాక, బాధ పడకు! ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకో! అని కేసీఆర్ జాగ్రత్తలు చెప్పినట్లు సమాచారం. కవిత కూడా కేసీఆర్‌ను... మీ ఆరోగ్యం ఎలా ఉంది? బాగున్నారా? అని కుశల ప్రశ్నలు అడిగినట్లు తెలిసింది. కాగా, తిహాడ్ జైలు నుంచి విడుదలైన కవిత మంగళవారం రాత్రి ఢిల్లీలోనే ఉండనున్నారు. భర్త అనిల్, సోదరుడు కేటీఆర్, ఇతర కుటుంబసభ్యులతో కలిసి బుధవారం మధ్యాహ్నం ఆమె హైదరాబాద్ చేరుకోనున్నారు. హైదరాబాద్ చేరిన వెంటనే నేరుగా ఎర్రవల్లిలో ఉన్న కేసీఆర్ వద్దకు వెళ్లనున్నారు.

# జైలు నుంచి విడుదలైన కవిత




ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో నిందితురాలిగా ఉన్న బీఆర్‌ఎసం ఎమ్మెల్సీ, కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత.. విడుదలయ్యారు. ఐదున్నర నెలల తర్వాత.. విడుదలైన కవితను రిసీవ్ చేసుకునేందుకు తీహార్ జైలు వద్దకు ఆమె కుటుంబ సభ్యులతో పాటు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులతో పాటు కార్యకర్తలు కూడా తరలివచ్చారు. కేటీఆర్, హరీష్ రావుతో పాటు మాజీ మంత్రులు కూడా ఆమెను రిసీవ్ చేసుకునేందుకు వచ్చారు. జైలు నుంచి పిడికిలి బిగించి బయటకు వచ్చిన కవిత.. మొదట తన కుమారున్ని చూడగానే గట్టిగా హత్తుకుని భావోద్వేగానికి లోనయ్యారు. ఆ తర్వాత భర్తను కూడా హత్తుకుని కన్నీళ్లు పెట్టుకున్నారు. అనతరం.. అన్నను మిగతా నేతలను కలిసి.. వాహనంలోకి చేరుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. “ఐదున్నర నెలల తర్వాత మీ అందరినీ మళ్లీ కలుసుకున్నందుకు ఆనందంగా ఉంది. 18 ఏళ్ల రాజకీయంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూశాను. నన్ను అనవసరంగా జైలులో పెట్టి ఇబ్బంది పెట్టినందుకు వాళ్లు కచ్చితంగా మూల్యం చెల్లించుకుంటారు. ఐదున్నర నెలల పాటు ఓ తల్లిగా పిల్లలకు, కుటుంబానికి దూరంగా ఉండటం ఎంతో ఇబ్బందిక విషయం. నేను మొండిదాన్ని. అనవసరంగా నన్ను జగమొండిగా మార్చారు. నన్ను, నా కుటుంబాన్ని ఎంతో ఇబ్బంది పెట్టారు. నన్ను అన్యాయంగా జైలులో పెట్టినవాళ్లకు వడ్డీతో సహా చెల్లిస్తాం.. ఆ సమయం త్వరలోనే వస్తుంది.

ఇటువంటి కష్ట సమయంలో నాకు, నా కుటుంబానికి అండగా ఉన్న వాళ్లందరికీ కృతజ్ఞతలు. నేను తెలంగాణ బిడ్డను, నేను కేసీఆర్ బిడ్డను.. తప్పు చేసే ప్రసక్తే లేదు. నేను మొండిదాన్ని, నేను మంచిదాన్ని. అనవసరంగా జైలుకు పంపించి నన్ను జగమొండిగా మార్చారు. మేము ఫైటర్స్. న్యాయంగా పోరాడతాం. ప్రజాక్షేత్రంలో ఇంకా గట్టిగా పోరాడతాం. కమిట్మెంట్‌తో పని చేస్తాం. చట్టబద్దంగానే కాకుండా రాజకీయ పరంగానూ పోరాడతాం. బీఆర్ఎస్ అండ్ కేటీఆర్ టీం అన్ బ్రోకబుల్.”కాగా.. కవిత విడుదల సందర్భంగా జైలు దగ్గరికి వచ్చిన బీఆర్ఎస్ అభిమానులు, కార్యకర్తలు.. బాణాసంచా కాల్చి ఆమెను స్వాగతం పలికారు. జై తెలంగాణ, జై కేసీఆర్, జై కవిత నినాదాలతో హోరెత్తించారు. కాగా.. తన కోసం వచ్చిన అభిమానులు, కార్యకర్తలందరికీ కవిత పాదాభివందనం తెలిపారు.